నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
గురువారం | 19 డిసెంబర్ 2024 | www.navatelangana.com

శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుంది



నవతెలంగాణ-రాయికోడ్

'శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుంది' అని ఇంపాక్ట్ ట్రైనర్ విజయలక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులతో ఇంపాక్ట్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలను యువత కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. విద్యార్థులు చెడు మార్గాలకు దూరంగా ఉండాలన్నారు. సమాజంలో తల్లిదండ్రులను, ఉపాధ్యా యులను గౌరవించాలన్నారు. స్మార్ట్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు హంస లాగా మంచిని స్వీకరించి చెడును వదిలేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ అంజయ్య, తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ దత్తురాని, సిబ్బంది సౌమ్య ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు ఆరోగ్య భద్రత కల్పించని సర్కార్



-ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

పోలీసులకు ఆరోగ్య భద్రత కల్పించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. బుధవారం శాసనమండలిలో సమావేశాల్లో ప్రశ్నోత్తరలో భాగంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పోలీసుల ఆరోగ్య భద్రత పై శ్రద్ధ తీసుకుందని కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల ఆరోగ్య భద్రత గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల యూసుఫ్‌గుడా ఏఎస్ఐ జనార్ధన్ చనిపోయినట్లు ఆవేదన చెందారు. పోలీస్ హెల్త్ కార్డులకు వెంటనే పెండింగ్లో ఉన్న డబ్బులను ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. పోలీసుల హెల్త్ కార్డు, సీఎం సహా నిధి విషయంలో ప్రభుత్వం దృష్టి పెట్టాలని మండల చైర్మన్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చానన్నారు.

పొలం కాదిది.. చెరువు



నవతెలంగాణ-దుబ్బాక

పచ్చగా కనిపిస్తున్న ఈ చిత్రం పంట పొలం అనుకుంటే "చెరువులో కాలేసినట్టే". ఇది దుబ్బాక పట్టణ కేంద్రంలోని రామసముద్రం చెరువు. నీరు కూడా కనిపించని స్థాయిలో చెరువు నిండా గుర్రపు డెక్క అల్లుకుపోయింది. గుర్రపు డెక్కను తొలగించకపోవడంలో సంబంధిత అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని, గుర్రపు డెక్కను వెంటనే తొలగించాలని దుబ్బాక పట్టణ వాసులు, రైతులు కోరుతున్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



నవతెలంగాణ-సిద్దిపేట

33 వ వార్డులో ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి సిద్దిపేట వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించినట్లు వార్డ్ కౌన్సిలర్ అబ్దుల్ మొయిజ్ -తస్లీమ్ బేగమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఉన్న కంటి సమస్యలను వైద్యులకు సూచించగా, వైద్యులు పరిశీలించి అవసరమైన వారికి సర్జరీ చేస్తామని తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు శ్రీనివాస్, గోరేమియా, ఆసుపత్రి సిబ్బంది, మున్సిపల్ జవాన్ రవి పాల్గొన్నారు.

26 అంశాలకు కౌన్సిల్ ఆమోదం



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో ఇరవై ఆరు అంశాలకు ఏకగ్రీవంగా కౌన్సిల్ ఆమోదం చేస్తూ తీర్మానం చేశారు. మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత ఆధ్వర్యంలో సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పట్టణంలో మంచినీటి సరఫరాకు అంతరాయం కలగకుండా పైప్ లైన్ లు, స్టార్టర్లు, గెట్ వాల్వ్, మోటర్ల రిపేర్ పనుల కొరకు రూ.4,90,000 లక్షలను కేటాయించుటకు, ఎల్లమ్మ చెరువు ఊర కాలువలో ఉన్న ముళ్ల పొదలు, రాళ్ళ కుప్పలను తొలగించుటకు రూ.3,96,000 లు, పలు అంశాలు పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేస్తూ మొత్తం ఇరవై ఆరు అంశాలకు కౌన్సిల్ ఆమోదిస్తూ తీర్మానించినారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ అయిలేని అనిత, కౌన్సిలర్స్ కొంకట నళిని దేవి, బోజు రమా దేవి, పెరుక భాగ్య రెడ్డి, బొజ్జ హరీష్, వాలా సుప్రజ, కమీషనర్ టి.మల్లికార్జున్ , కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

గుండెపోటుతో యువ రైతు మృతి

నవతెలంగాణ-తొగుట

గుండెపోటుకు గురై యువ రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని వెంకటరవు పేట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన (సుధా కర్) బొగ్గుల రాజు (27) గత కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురయ్యాడు. ఆర్వీఎం ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటూ ఉన్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి గుండెపోటు రావడంతో ఆర్విఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. మృతునికి భార్య కవిత, కుమారుడు అశ్వంత్, కూతురు అరణ్య ఉన్నారు. కుటుంబాన్ని పోషిస్తున్న యజమాని మృతితో కుటుంబం రోడ్డున పడింది. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు.

వన్ మెన్ కమిషన్‌కు మాల మహానాడు వినతి



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్


ఎస్సీ వర్గీకరణపై అభ్యంతరాలను చేపట్టిన వన్ మెన్ కమిషన్‌కు బుధవారం కరీంనగర్‌లో మాల మహానాడు ఉమ్మడి కరీంనగర్ పక్షాన ఎస్సీ వర్గీకరణ చేపట్టవద్దని వినతిపత్రం అందజేశారు. వన్ మెన్ కమిషన్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ షమీం అత్తర్‌కు మాల మానాడు నాయకులు మాలలే అన్ని పథకాలలో తీసుకుంటున్నారని, మాదిగ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని వివరించినట్లు తెలిపారు. వాస్తవంగా మాదిగలే కార్పొరేషన్‌ల్లో ఎక్కువ లబ్ది పొందారని పేర్కొన్నారు. కొంతమంది స్వార్థం కోసం ఎస్సీ వర్గీకరణ ముందుకు తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి బోజు రవీందర్, మాల మహానాడు సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు జంజీరపు ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పుల్లూరు ఏపీజీవీబీ బ్యాంకు సేవలకు అంతరాయం

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

ఈనెల 28 నుండి 31 వరకు ఏపీజీవీబీ సేవలకు అంతరాయం ఏర్పడుతుందని ఖాతాదారులు సహకరించాలని పుల్లూరు ఏపీజీవీబీ బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ గుడిసె విజయ్ తెలిపారు. బుధవారం సిద్ధిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు ఏపీజీవీబీ బ్యాంకు విజయ్ ఖాతాదారులకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ ఏపీజీవీబీ బ్యాంకు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో కలుస్తున్నందున బ్యాంకు సేవలు మొబైల్ బ్యాంకింగ్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ లాంటి సేవలకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. అలాగే క్రాప్ లోన్ రెన్యువల్ ఏడాది కాలంలో చేసుకుంటే వడ్డీ లేని ఋణం పొందడమే కాకుండా సివిల్ స్కోర్ కూడా పెరుగుతుందన్నారు. రైతులు ఖాతాదారులు సహకరించాలని తెలిపారు.

బయో సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ఇర్కోడు ఫస్ట్



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

సిద్ధిపేట జిల్లా బయోలాజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం నిర్వహించిన జిల్లా స్థాయి బయో సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ మోడల్ స్కూల్ పదో తరగతి విద్యార్థి వేణు జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రవిందర్ గౌడ్ తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ మెమోరండం, ప్రశంసా పత్రం అందజేశారు. ఎంపికైన విద్యార్థి నీ ఉపాధ్యాయులు రాజేందర్ బయో సైన్స్ ఫోరం సభ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ధర్మాజీపేట విద్యార్థులు

నవతెలంగాణ-దుబ్బాక

జిల్లా కేంద్రమైన సిద్దిపేటలో ఈనెల 17, 18 తేదీల్లో నిర్వహించిన సీఎం కప్ పోటీల్లో భాగంగా దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ స్కూల్ హెచ్‌ఎం ఎండీ.సాదత్ అలీ తెలిపారు. వాలీబాల్ పోటీల్లో అండర్ 18 జూనియర్‌లో బాలికలు అభిజ్ఞ, అక్షయలు, సీనియర్‌లో అభినవ్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం హర్షనీయమని, విద్యార్థులను, పీఈటీ శైలజను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

రామ్‌సానిపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం



నవతెలంగాణ-జోగిపేట

ఆందోల్ మండలంలోని రాంసానిపల్లి గ్రామంలో పశు గనాబివృద్ధి, పశుసంవర్ధక శాఖ అద్వర్యంలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాడి పశువులకు గర్భకోశ చికిత్సలు, సాధారణ చికిత్సలు, లేగాదూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. అనంతరం మండల పశు వైద్యాధికారులు డాక్టర్ విశాల్ మాట్లాడుతూ.. రైతులు పాడి పశువులకు లింగ నిర్ధారణ జరిగిన వీర్యాన్ని వేయించుకోవాలని, దాంతో 95శాతం ఆడ దూడలు జన్మిస్తాయన్నారు. పశువులకు సకాలంలో ఎద లక్షణాలు గుర్తించి ఎద సూదులు వేయించుకోవాలని, దూడలకు సకాలంలో నట్టల నివారణ మందులు తాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విహారిక, గోపాలమిత్ర సూపర్‌వైజర్ సి.అర్జునయ్య విఏ.అనీషాబేగం, శ్రీదేవి, గోపాలమిత్రులు, కె.ఆర్ .ప్రభు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలకు.. విస్తృత ప్రచారం





- వైద్య, రక్తదాన శిబిరాలు... సెమినార్ల నిర్వహణ
- ఇంటింటికీ సీపీఐ(ఎం) పేరుతో మాస్ విరాళాల సేకరణ
- ప్రజల నుంచి ఎర్రజెండా మహాసభలకు అపూర్వ ఆధరణ
- ఊరూవాడన వాల్‌రైటింగ్, పోస్టర్స్ ప్రచారం
- విస్తృత ఏర్పాట్లలో ఆహ్వాన సంఘం



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల జయప్రదం కోసం ఆహ్వాన సంఘం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు 2025 జనవరి 25-28 తేదీల్లో సంగారెడ్డి పట్టణంలో జరగనున్నాయి. మహాసభలు, బహిరంగ సభలకు సీపీఐ(ఎం) జాతీయ నాయకత్వం హాజరుకానుంది. మహాసభలను విజయవంతంగా జరిపేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహాసభల విశిష్టతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విస్తృత ప్రచారం జరిగేలా జిల్లా వ్యాప్తంగా ఊరూవాడన వాల్ రైటింగ్, పోస్టర్స్, కరపత్రాల రూపంలో ప్రచారం చేస్తున్నారు. సీపీఐ(ఎం) అనుసరిస్తున్న ప్రత్యామ్నాయ రాజకీయ, ఆర్థిక విధానాలు, ప్రజల పక్షాన నిర్వహించిన పోరాటాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇంటింటికీ సీపీఐ(ఎం) నినాదంతో మాస్ విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. చిన్నా పెద్ద తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజల నుంచి సీపీఐ(ఎం) మహాసభలు జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ మంచి ఆధరణ చూపుతున్నారు. మహాసభల సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు-ప్రజలపై మోపుతున్న భారాలు, లౌకిక విధానం, రాజ్యాంగ పరిరక్షణ-మతోన్మాద ప్రమాదం, 4 లేబర్ కోడ్స్ వంటి అంశాలపై సెమినార్స్ నిర్వహిస్తున్నారు. ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు.

వైద్య, రక్తదాన శిబిరాలు..

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల్ని పురష్కరించుకుని బహు ముఖ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వైద్య, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు చేయించి మందుల్ని అందజేస్తున్నారు. పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా 50 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. పారిశ్రామిక వాడలైన బొల్లారంలో మెడికల్ క్యాంపు నిర్వహించగా 200 మంది శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. బీరంగూడలో నిర్వహించిన వైద్య శిబిరంలో 100 మంది వరకు పాల్గొన్నారు. సంగారెడ్డి పట్టణంలోని బాబానగర్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 100 మంది వరకు పాల్గొన్నారు. పట్టణ పేదలు, మధ్యతరగతి ప్రజలు వైద్య శిబిరాల్లో పాల్గొన్నారు. సీపీఐ(ఎం) చేపట్టిన కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ వైద్య నిపుణులు, నర్సులు, మెడికల్ సిబ్బంది సైతం స్వచ్ఛందంగా సీపీఐ(ఎం) నిర్వహించిన వైద్య శిబిరాల్లో పాల్గొని ప్రజలకు వైద్య సేవలందించడం, మందుల్ని పంపిణీ చేశారు.

సీపీఐ(ఎం) విధాన ప్రచారం.. సెమినార్లు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రాజకీయ, ఆర్థిక విధానాలు, ప్రత్యామ్నాయ మార్గాలకు సంబంధించిన విషయాల్ని ప్రజల్లో చర్చ పెట్టడంతో పాటు శ్రామిక వర్గాన్ని చైతన్య పరిచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉద్యోగులు, కార్మికులు, మధ్య తరగతి శ్రేణులు అధికంగా ఉన్న సంగారెడ్డి జిల్లాలో సీపీఐ(ఎం) మహాసభల సందర్భంగా పలు అంశాలపై సెమినార్లు నిర్వహిస్తున్నారు. "లౌకిక విధానం, రాజ్యాంగ పరిరక్షణ-మతోన్మాదం" అనే అంశంపై సంగారెడ్డిలో నిర్వహించిన సెమినార్‌కు సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు హాజరై ప్రసంగించారు. పటాన్‌చెరులో "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు- కార్మిక వర్గ కర్తవ్యం" అనే అంశంపై సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు హాజరై ప్రసంగించారు. "ప్రభుత్వ రంగం-ప్రయివేటీకరణ" అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జె.వెంకటేశ్, "లేబర్ కోడ్‌లు-కార్మిక వర్గం కర్తవ్యం" అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ పాల్గొని ప్రసంగించారు. జహీరాబాద్‌లో నిర్వహించిన సెమినార్‌కు కార్మికులు హాజరయ్యారు.

వాల్ రైటింగ్, పోస్టర్స్, కరపత్రాల ప్రచారం

పటాన్‌చెరు ఏరియా, కంది, సంగారెడ్డి ప్రాంతాలో సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల్ని జయప్రదం చేయాలని, ఎర్రజెండా విశిష్టతను తెలిపేలా వాల్ రైటింగ్ రాస్తున్నారు. సీపీఐ(ఎం) నాయకులు డిజిటల్ పేయింటర్ విఘ్నేష్ ఆధ్వర్యంలో పలువురు ఆర్టిస్టుల బృందం జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ వాల్ రైటింగ్ రాస్తుంది. ప్రధాన రహదారులు, పట్టణాల్లోని గోడలపై రాసిన ప్రచార రాతలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. సీపీఐ(ఎం) మహాసభల విశిష్టతను వివరిస్తూ ముద్రించిన తెలుగు, హిందీ కరపత్రాలను విస్తృతంగా పంపిణీ చేస్తున్నారు. మహాసభలకు సంబంధి ంచిన వాల్ పోస్టర్లను సైతం జిల్లాలోని 27 మండలాలు, పార్టీ ఉద్యమ కేంద్రాలు, పారిశ్రామిక వాడల్లో విస్తృతంగా అంటిస్తున్నారు.

మహాసభలకు ప్రజల అపూర్వ ఆధరణ..

పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న సంగారెడ్డి జిల్లాలో సీపీఐ(ఎం) మహాసభల నిర్వహణ, ప్రజా పోరాటాల కోసం ప్రజల నుంచి విరాళాలు సేకరిస్తున్నారు. పటాన్‌చెరు, సంగారెడ్డి, జహీరాబాద్, సదాశివపేట, ఆందోల్-జోగిపేట, నారాయ ణఖేడ్, బొల్లారం వంటి పట్టణ కేంద్రాలతో పాటు ఇన్నాపూర్, కొండాపూర్, కంది, చౌటకూర్, ముని పల్లి, పుల్కల్ వంటి కేంద్రాల్లోనూ ఇంటింటికీ సీపీఐ(ఎం) నినాదంతో విరాళాల్ని సేకరిస్తున్నారు. సీపీఐ(ఎం) నాయ కులు, కార్యకర్తలు దళాలుగా ఏర్పడి ఇళ్లు, షాపుల్లో కరపత్రా లు పంచుతూ పార్టీ మహాసభలు, ప్రజా పోరాటాల గురించి వివరిస్తూ ఆర్థిక సహాయం కోరుతున్నారు. పరిశ్రమలల్లో గేట్ మీటింగ్, సమావేశాలు నిర్వహించి మహాసభల జయప్రదం కోసం ప్రచారం చేస్తున్నారు.

జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం



జిల్లా వ్యాప్తంగా వివిద రూపాల్లో ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నాం. సంగారెడ్డిలో మహాసభలు జరగడం తొలిసారి అయినందున విజయవంతంగా జరిపేందుకు పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేస్తున్నాయి. జిల్లాలో ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) నిర్వహించిన పోరాటాలు, విజయాల్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లిన సందర్భంగా వారి నుంచి మంచి స్పందన వస్తుంది. ఎర్రజెండా పోరాటాల వల్లనే సమస్యలు పరిష్కరించబడతాయనే అభిప్రాయం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

- గొల్లపల్లి జయరాజు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

అపూర్వ ఆధరణ



సంగారెడ్డిలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల జయప్రదం కోసం ఆహ్వాన సంఘం ఏర్పాట్లు చేస్తుంది. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సెమినార్లు, మాస్ విరాళాల సేకరణ, వాల్‌రైటింగ్, పోస్టర్స్, కరపత్రాల ప్రచారం, వైద్య శిబిరాల వంటి బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. సీపీఐ(ఎం) మహాసభల జయప్రదం కోసం ప్రజల వద్దకెళ్తున్నాం. అన్ని వర్గాల ప్రజల నుంచి అపూర్వ ఆధరణ లభిస్తుంది. కార్మికులు పెద్ద ఎత్తున తమ వేతనాల్లోంచి విరాళాలిస్తున్నారు. సామాన్య ప్రజలు సైతం మేమున్నామంటూ తోచిన సాయం చేస్తున్నారు.

- చుక్క రాములు, ఆహ్వాన సంఘం చైర్మెన్



మానవ మేథకు కృత్రిమ మేథ సాటిరాదు

బఫెలో విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ వేణు గోవిందరాజు



నవతెలంగాణ-పటాన్‌చెరు

లక్షల సంవత్సరాల పరిణామ ప్రక్రియల ద్వారా రూపొందించబడిన లక్షణం, సందర్భాన్ని బట్టి క్రియాశీలంగా వ్యవహరించే ప్రత్యేక సామర్థ్యాన్ని మానవులు కలిగి ఉన్నారని, దీనికి విరుద్ధంగా డేటాసెట్‌లపై కృత్రిమ మేథ ఆధారపడి అనుకరించే సామర్థ్యానికి పరిమితమవుతోందని అమెరికాలోని బఫెలో విశ్వవిద్యాలయ పరిశోధన, ఆర్థికాభివృద్ధి విశిష్ట ఆచార్యుడు డాక్టర్ వేణు గోవిందరాజు అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో 'కృత్రిమ మేథ వికాసం: మానవ భాషా కమ్యూనికేషన్ పై దృక్కోణం' అనే అంశంపై బుధవారం అతిథ్య ఉపన్యాసం చేశారు. చెక్ లిస్టులు, పరీక్షలు, పరిశీలనలతో కృత్రిమ మేథ మనకు సాయపడుతున్నప్పుడు, మానవ ఆలోచన సంక్లిష్టతను ప్రతిబింబించడంలో సవాళ్లను ఎదుర్కొంటోంద న్నారు. కృత్రిమ మేథ రంగంలో నిపుణుడైన ఆయన, ముఖ్యంగా మానవ భాషా కమ్యూనికేషన్ రంగంలో తన లోతైన అవగాహనను అందించారు. చేతి వ్రాత గుర్తింపులో డాక్టర్ వేణు మార్గదర్శక పని, అమెరికా పోస్టల్ సర్వీస్ ఉపయోగించే మొదటి చేతివ్రాత చిరునామా వివరణ వ్యవస్థ అభివృద్ధికి దారితీసింది. దాదాపు వంద మిలియన్ డాలర్ల ప్రాయోజిత ప్రాజెక్టులకు ఆయన నాయకత్వం వహించడంతో పాటు ఆరు పేటెంట్లు, 460 పరిశోధక పత్రాలను ప్రచురించి, పలు ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు.భాషా సంభాషణను ప్రసంగం, రచన, సంజ్ఞలు అనే మూడు ప్రాథమిక విభాగాలుగా డాక్టర్ వేణు విభజించారు. పది భావోద్వేగ స్థితులైన ఏకాగ్రత, గందరగోళం, ధ్యానం, నిరాశ, బాధ, సందేహం, ఆసక్తి, సాక్షాత్కారం, విశ్వాసం, విసుగు వంటివి అభ్యాస ప్రక్రియ లో ఉంటాయన్నారు. మేధస్సు యొక్క సాంప్రదాయ నిరాశావాద దృక్కోణాలను సవాలు చేస్తూ, విభిన్న భాగాల మధ్య సంక్లిష్ట పరస్పర చర్యల నుంచి ఉత్పన్నమయ్యే ఒక ఉద్భవిస్తున్న దృగ్విషయంగా ప్రదర్శిం చారు. సంక్లిష్ట లక్ష్యాలను సాధించడానికి వివిధ ఏజెంట్ల మధ్య సహకారాన్ని ప్రోత్సహిస్తూ, తెలివితేటలు ద్రవం వలె ఆయా పరిస్థితులను బట్టి మారుతుంటాయన్నారు. మేధస్సు అనేది సహజంగానే సామాజికమైనది, పరస్పరం ఆధారపడి ఉంటుందని స్పష్టీకరించారు. స్కూల్‌ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి అతిథిని స్వాగతించగా, గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు సత్కరిం చారు. ఈ అతిథ్య ఉపన్యాసం తరువాత డాక్టర్ వేణు గీతం లోని డైరెక్టర్లు, విభాగాధిపతులు, సీనియర్ అధ్యాపకులతో ముఖాముఖి చర్చించారు.ఆ తరువాత సైబర్ ఫోరెన్సిక్, నెట్ వర్క్స్ ప్రయోగశాలలు, జీ-ఎలక్ట్రా, టీఈపీఈ, ఏరోమో డలింగ్ ల్యాబ్‌లను సందర్శించడమే గాక, ఇంజనీరింగ్ విద్యార్థులు ఏర్పాటుచేసిన ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్‌లను కూడా పరిశీలించారు.

జమిలి ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
- రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని పిలుపు



నవతెలంగాణ-సదాశివపేట

జమిలి ఎన్నికలు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. మండలంలోని ఆత్మకూరు గ్రామంలో బుధవారం 'ఇంటింటికి సీపీఐ(ఎం)' పేరుతో విరాళాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జమిలి ఎన్నికలతో కేంద్రం రాష్ట్రాల హక్కులు హరించి వేస్తుందన్నారు. ఫెడరలిజంతో సహా రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని దెబ్బతీసే 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' లక్ష్యంగా రూపొందించిన వివాదాస్పద రాజ్యాంగ సవరణ బిల్లును ప్రతిపక్ష పార్టీలు ముక్తకంఠంతో వ్యతిరేకించాయన్నారు.ఈ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరే కంగా ఉందని, ప్రజాస్వామ్య స్వరూపం, సమాఖ్య వాదంపై దాడి చేస్తుందన్నారు. రాష్ట్ర అసెంబ్లీ పదవీకాలంను, ఎలా కేంద్ర పదవీకాలంలోకి మార్చుతారని ప్రశ్నించరు. సంగారెడ్డిలో జనవరి 25 నుండి 28 వరకు జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల కోసం మెగా ఇంటింటా విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. మహాసభల ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ఈ మహాసభకు పార్టీ జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు హాజరు కానున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ప్రవీణ్, నాయకులు అనిల్, మల్లేష్, పుష్పమ్మ ప్రసాద్, శ్రీనివాస్, మోహన్, పాండురంగం, మోహన్ చారి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- పోరాటాల్లోనే కాదు సేవా కార్యక్రమాల్లో ముందంజ
- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.మాణిక్యం



నవతెలంగాణ-సంగారెడ్డి

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో స్థానిక బాబానగర్‌లో పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ.మాణిక్యం హాజరై ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ప్రజా సంక్షేమం, ఆరోగ్యం కోసం ఆలోచించే ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అని కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో వైద్యం పూర్తిగా కార్పొరేట్ మమం అయిందన్నారు. పేద ప్రజలకు వైద్యం అందక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా ఆలోచించి.. పేదలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. కాగా ఈ శిబిరంలో వైద్యులు ఉచితంగా పరీక్షలు చేసి.. అవసరం ఉన్న వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సంగారెడ్డి కార్యదర్శి ఎం.యాదగిరి, పార్టీ నాయకులు, సహారా హాస్పిటల్ డాక్టర్ రాధాకృష్ణారెడ్డి, సిస్టర్ రత్నకుమారి, ఎంఒడి బుమేష్, నర్సులు కిషన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండో అంతస్తు నుంచి పడి కార్మికుడు మృతి



నవతెలంగాణ-పటాన్‌చెరు

సోలార్‌కు సంబంధించిన పనులు చేస్తూ రెండో అంతస్తు నుంచి పడి కార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలోని బీడీఎల్ భానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. బీడీఎల్ బానూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని భానూర్ గ్రామానికి చెందిన యోగేశ్వర్ రెడ్డి(30) మండలంలోని పాశమైలారం పారిశ్రామికవాడలో గల కేకే ఎనర్జీ పరిశ్రమలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. బుధవారం జనరల్ షిఫ్ట్ కు వెళ్లిన యోగేశ్వర్ రెడ్డి కాంట్రాక్టర్ సూచనల మేరకు అదే పారిశ్రామిక వార్డులో గల ఫ్యూజో సోలార్ పరిశ్రమలో పనులు చేసేందుకు వెళ్లాడు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో రెండో అంతస్తులో సోలార్‌కు సంబంధించిన పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు రెండో అంతస్తు నుంచి కిందపడిపోగా తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటినా పటాన్‌చెరు పట్టణంలోని ధ్రువ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కొద్దిసేపటికే అతడు మృతి చెందాడు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య శ్రావణి ఫిర్యాదు మేరకు ఎస్ఐ భరత్ భూషణ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

టీపీటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-హత్నూర

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) హత్నూర మండల నూతన కమిటీ ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమశేఖర్, రామ చందర్ తెలిపారు. హత్నూర మండల అధ్యక్షులుగా నరేష్, ప్రధాన కార్యదర్శిగా సంగారెడ్డి, ఉపాధ్యక్షులుగా నర్సింగ్, లోకనాథం, జ్యోతి, కార్యదర్శులుగా గంగరాజు, ధర్మారావు, వెంకటేశం, ప్రసన్న, జిల్లా కౌన్సిలర్లుగా గణేష్, రజిని, గణేష్, గౌసుద్దీన్, మల్లప్ప, నరేష్, మాధురి, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా సత్యనారాయణ, సభ్యులుగా ప్రేమలత, సోషల్ మీడి యా కన్వీనర్‌గా మంజుల, సభ్యులు సంధ్యా రాణిలు ఏకగ్రీ వంగా ఎన్నికైనట్టు వారు తెలిపారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో మండలాధ్యక్ష పదవి ఇచ్చినందుకు రాష్ట్ర, జిల్లా నాయ కులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయుల డీఏ, పీఆర్సీ, సీపీఎస్ రద్దు తదితర సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తూ ఉపాధ్యాయ సమస్యలను ఎప్పటికప్పుడు పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాల్ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మున్సిపల్ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మున్సిపాల్ కార్యలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం మీటింగ్ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు అతిమెల మణిక్యం మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలో రాకముందు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.26 వేలు జీతం పెంచాలని ఈఎస్ఐ - పిఎఫ్ సౌకర్యం కల్పించాలని పర్మినెంట్ చేయాలని ప్రమాద బీమ కల్పించాలని డిమాండ్ చేశారు. మున్సిపాల్టిలో అధనంగా వర్కర్లను పెంచాలన్నారు. అసెంబ్లీ సమవేశల్లో మున్సిపాల్ జీతాలపై పర్మినెంట్ పై చర్చలు జరపాలన్నారు. ఈ కార్యక్రములో సీఐటీయూ డివిజన్ కార్యదర్శి రమేష్, మున్సిపాల్ యూనియన్ నాయకురాలు శకుంతల, శరదసయమ్మ, లక్ష్మి, బెబి, సుశీల, నిర్మల, గారమ్మ, కుమార్, ఏసు, సుధాకర్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక నిల్వపై పోలీసుల దాడి

-సుమారు 10 ట్రాక్టర్ల ఇసుక సీజ్
-ట్రాక్టర్‌పై కేసు నమోదు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులేకుండా నిల్వ చేసిన అక్రమ ఇసుక నిల్వపై ఎస్ఐ క్రిష్ణారెడ్డి బుధవారం కొరడా ఝులిపిం చారు. సుమారు 10 ట్రాక్టర్ల అక్రమ ఇసుక నిల్వను సీజ్ చేసి అక్రమ ఇసుక రవాణ చేస్తున్న ట్రాక్టర్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ క్రిష్ణారెడ్డి తెలిపారు.

లెక్చరర్‌లను కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి చంద్రశేఖర్

నవతెలంగాణ-సదాశివపేట



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్‌ల సందర్భంగా ప్రగతి జూనియర్ కళాశాల లోని గ్రాడ్యుయేట్ లెక్చరర్‌లను అదేవిధంగా వివిధ కళాశాల ప్రిన్సిపాల్‌లను ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రముఖ న్యాయవాది లంటూ చంద్రశేఖర్ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్ ఎలక్షన్‌లో తేను గెలిస్తే శాసనమండలిలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోల.విజయ్ కుమార్, మహేష్, సంతోష్, చారీ,రాము తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
గురువారం | 19 డిసెంబర్ 2024 | www.navatelangana.com

ఆటో డ్రైవర్ల వేషధారణలో అసెంబ్లీకి సంగారెడ్డి ఎమ్మెల్యే

నవతెలంగాణ-సంగారెడ్డి



ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆటో డ్రైవర్ల వేషధారణలో అసెంబ్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ఆటో డ్రైవర్ల సమస్యలపై బీఆర్ఎస్ అసెంబ్లీలో వాయిదా తీర్మానం చేపట్టాలని కోరినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత చర్యలతో ఆటో డ్రైవర్లు ఇబ్బం దులు పడుతున్నారన్నారు. ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వారి కుటుంబాలను ఆదుకోవాలని వాయిదా తీర్మానం ప్రవేశపెట్టామన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినట్టుగా ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఏడాదికి రూ.12,000 ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.

చర్చి ప్రారంభత్సవంలో పాల్గొన్న తన్వీర్

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలో గల ఖాన్‌జ మాల్‌పూర్‌లో బుధవారం జరిగిన న్యూ అపొస్తలిక్ చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన్ను సంఘ పెద్దలు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం తన్వీర్ మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరు ఒకరిని ఒకరు గౌరవిస్తూ సమాజంలో సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బాల్రాజ్ వివిధ సంఘాల పాస్టర్లు సంఘ కాపరులు కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ కుతుబుద్దీన్, మాజీ కౌన్సిలర్లు రాములు నేత, ముత్తిరామ్,నవీద్ పాల్గొన్నారు.

ఉచిత కుట్టు మిషన్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా ఉచిత కుట్టు మిషన్‌లు అందజేస్తున్నట్టు జిల్లా మైనార్టీ అధికారి డి. దేవుజా తెలిపారు. కావున ఈనెల 16 నుంచి 31 వరకు మైనార్టీ మహిళలు (ముస్లిం, సిక్కులు, బుద్ధిస్ట్స్, జైన్స్ పార్సీలు) ఆన్లైన్ ద్వారా TGOBMMS web: tgobmms.cgg.gov.in ద్వారా అప్లికేషను చేసుకుని, అప్లికే షను హార్డ్ కాపీని జిల్లా మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో ఇవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు 9032122939ను సంప్రదించాలన్నారు. తెల్ల రేషన్ కార్డు లేదా ఆహార భద్రతాకార్డ్ లేదా గ్రామీణప్రాంతాల వారికి 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికీ 2.00 మించకుండ ఆదాయ ధృవపత్రం, ఆధార్ కార్డు, వయస్సు 18 నుంచి 55 ఏండ్లు, తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ రేకగ్నైజేడ్ ద్వార నేర్చుకున్న టైలర్ సర్టిఫికెట్, కనీసం 5వ తరగతి విద్య అర్హత కలిగి ఉండాలన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్‌కు రూ.60,000, ర్యాకల్‌కు చెందిన ప్రభాకర్ గౌడ్‌కు రూ.60,000, నిజంపేట్‌కు చెందిన శాంతమ్మకు 24,000 సీఎం సహాయనిధి చెక్కుల ను ఉమ్మడి మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షెట్కార్, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో నాగల్గిద్దా మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేష్ చారి,మాజీ జడ్పీటీసీ చందర్ నాయక్, నారాయణ రెడ్డి, విట్టల్ రెడ్డి, సంగమేష్ షెట్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి ఘన సన్మానం

నవతెలంగాణ-హత్నూర



నూతనంగా ఉద్యోగం సంపాదించి ట్రైనింగ్ తర్వాత హత్నూర పోలీస్ స్టేషన్‌కు వచ్చిన పోలీస్ సిబ్బంది, ఎస్సైను సిరిపురం మాజీ ఎంపీటీసీ మచ్చ నరేందర్ బుధవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బంది శాంతి భద్రతలో ప్రజలతో మమేకమై విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, నగేష్ గౌడ్, మధు, మణయ్య, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వక్ఫ్‌బోర్డు మెంబర్‌గా ఆస్మ శరీన్



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణానికి చెందిన 19వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆస్మ శరీన్‌ను జిల్లా వక్ఫ్‌బోర్డు మెంబర్‌గా నియమిస్తూ కలెక్టర్ వల్లూరి క్రాంతి ఉత్తర్వులు జారీ చేశారు. 2014-2019 వరకు అందోలు-జోగిపేట మున్సిపాల్టీ పరిధిలోని 19వ వార్డు కౌన్సిలర్‌గా ఆమె పనిచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వక్ఫ్‌బోర్డు సభ్యురాలిగా నియమించినందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలిపారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులను కాపాడేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. వక్ఫ్‌బోర్డు ద్వారా పేద ముస్లీం మైనార్టీలకు లబ్ధి చేకూర్చేందుకు, వారి అభ్యున్నతికి తనవంతు ప్రయత్నం ఉంటుందన్నారు.

నేటి ఛలో అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-జోగిపేట



ఎస్సీ వర్గీకరణ చేస్తాననే నిర్ణయాన్నీ సీఎం రేవంత్‌రెడ్డి వెనక్కి తీసుకోవాలని.. దళితులను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా దూరం చేసే కుట్రలకు నిరసనగా ఈనెల 19న నిర్వహించ తలపెట్టిన ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంగారెడ్డి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు అందోల్ మల్లేశం పిలుపునిచ్చారు. మాలలు సంగారెడ్డి జిల్లా నుంచి వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కరుణాకర్, అందోల్ మండల అధ్యక్షులు బహుజన ప్రసాద్, యువజన విభాగం నాయకులు చెట్టయ్యా జిల్లా నాయకులు దీనభాంధవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ(ఎఫ్) కార్మిక విభాగం మండలాధ్యక్షులుగా



మారుతి రాజు

నవతెలంగాణ-హత్నూర

ఐఎన్‌టీయూసీ(ఎఫ్) కార్మిక విభాగం హత్నూర మండలాధ్యక్షులుగా దౌల్తాబాద్ గ్రామానికి చెందిన బట్టు మారుతి రాజును నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం చేతుల మీదుగా నియామక పత్రాన్ని బుధవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు ఈ బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నమ్మకంతో అధ్యక్ష పదవి ఇచ్చారని.. సమన్యాయం చేస్తూ కార్మిక విభాగాన్ని ముందుకు తీసుకెళ్తానన్నారు. ఆయా శాఖల్లో కమిటీలను ఏర్పాటు చేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ(ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మెదక్ జిల్లా అధ్యక్షులు ఎర్ర చంద్రశేఖర్ గౌడ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజు యాదవ్, హత్నూర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పటాన్చెరు నరేందర్, చెన్నారెడ్డి,ఆకుల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సోలక్‌పల్లిలో అయ్యప్ప మహా పడిపూజ

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని సొలక్‌పల్లిలో జంగారెడ్డి గురుస్వామి నేతృత్వంలో బుధవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి 18వ మహాపడిపూజ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేకంగా విచ్చేసి అయ్యప్ప పూజలు నిర్వహించారు. మహాపడిపూజ కార్యక్రమానికి హాజరైన అయ్యప్ప భక్తులతో పాటు నాయకులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో పటాన్చెరు అసెంబ్లీ సెగ్మెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా పరిషత్తు మాజీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం మాజీ ఎంపీపీ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్, జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సోలక్ పల్లి శ్రీకాంత్ రెడ్డి, టిపిసిసి శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గంగు రమేష్, మద్ది వీరారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో కల్‌బేమల్..



- ప్రధాన రోడ్లపైనే మురికి నీరు
- అధికారుల పర్యవేక్షణా లోపం..
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న జనం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండల పరిధిలోని కల్‌బేమల్ గ్రామపంచాయతీ సమస్యల వలయంలో చిక్కుకుపోయింది. దశాబ్ద కాలంగా ఊరినిండా సమస్యలతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. పారిశుధ్యం నుంచి మొదలు తాగునీటి దాకా సమస్యలే ఉన్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

న్యాల్కల్ మండల పరిధిలోని కల్‌బేమల్ గ్రామ పంచాయతీలో 1920 మంది ఓటర్లున్నారు. అయితే కర్ణాటక సరిహద్దు గ్రామం అవడంతో.. మండల అధికారుల పర్యవేక్షణ కరువైంది. దాంతో గ్రామంలో సమస్యలు తిష్ట వేసుకున్నాయి. జనవాసాల మధ్య గల ప్రధాన రోడ్లపైనే మురికి నీరు పారుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురికి కాలువలు లేక పారిశుధ్యం అధ్వానంగా మారిందని మండిపడుతున్నారు. దాంతో దోమలు ప్రబలి రోగాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుధ్యం, విధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు, గ్రామ స్పెషలాఫీసర్లు పంచాయతీలపై పర్యవేక్షణ చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. తూతూ మంత్రంగా పరిశీలించి వెళ్లిపోతున్నారని మండిపడుతున్నారు. గ్రామ ప్రధాన రోడ్డుపై గల బ్రిడ్జి సైతం శిథిలావస్థకు చేరుకున్నదని.. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణాలు చేయాల్సిన దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు పరవేక్షిస్తేనే సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా సమస్యల విషయమై ఎంపీఓ సురేష్‌ను వివరణ కోరగా.. పంచాయతీల నిధుల కొరత ఉన్నదన్నారు. పంచాయతీ సెక్రెటరీల జీతాలతో పనుల నిర్వహణ చేస్తున్నారన్నారు. గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతాం.

తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం..



మురికి కాలువలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ప్రధాన రోడ్డుపై బ్రిడ్జి నిర్మించాలి. ప్రత్యేక అధికారుల పాలనలో ఊరు నిండా సమస్యలే ఉన్నాయి. ఇప్పకైనా జిల్లా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

– బోజిరెడ్డి, స్థానికులు



భేల్ కంపనీని సందర్శించిన నేషనల్ కమిషన్ చైర్మెన్

నవతెలంగాణ-రామచంద్రాపురం

మహారత్న కంపెనీల్లో ఒకటైన రామచంద్రాపురం భేల్ కంపెనీని నేషనల్ కమిషన్ ఫర్ సఫాయి కరంచారీస్ చైర్మెన్ వెంకటేశన్ బుధవారం సందర్శించారు. చైర్మెన్‌కు భేల్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.వి రాజా, జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు సాదరంగా స్వాగతం పలికారు. సిఐఎస్ఎఫ్ కమాండెంట్ మంజిత కుమార్ నేతృత్వంలో గాడ్ ఆఫ్ ఆనర్ గౌరవ వందనం అందించారు. అనంతరం పరిపాలన భవనంలో చైర్మెన్ భేల్ అధికారులతో కలిసి మొక్కను నాటా రు. తర్వాత అధికారులతో చర్చలు జరిపారు. కాంట్రాక్టు ఉద్యోగుల శ్రేయస్సు, చట్టబద్ధమైన నియమాలు నిబంధనల అమలు గురించి ఉద్యోగులను అడిగి తెలుసు కున్నారు. వివిధ సంఘాల ప్రతినిధులు అధికారులు చైర్మెన్‌ను సత్కరించారు.

నేరాల నియంత్రణకు కమ్యూనిటీ కాంటాక్ట్

- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్
- సంగారెడ్డి పట్టణం, నారాయణరెడ్డి కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్
- ఒక అనుమానిత వ్యక్తితో పాటు, 42- బైక్స్, 3 ఆటోలు స్వాధీనం

నవతెలంగాణ-సంగారెడ్డి



నేరాల నియంత్రణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డన్ అండ్ సర్చ్) అని ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. బుధవారం ఉదయం 4 గంటలకు సంగారెడ్డి డీఎస్పీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ ప్రోగ్రామ్ (కార్డన్ అండ్ సర్చ్) నిర్వహించినట్టు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సంగారెడ్డిటౌన్, నారాయణరెడ్డి కాలనీని 100 మంది పోలీసులతో చుట్టూ ముట్టి లోపలి వ్యక్తులు బయటకు వెళ్ళకుండా, బయటి వ్యక్తులు లోపలికి రాకుండా ఒక కాంచె లాగా ఏర్పాటు చేసి, ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసినట్టు చెప్పారు. సంగారెడ్డి పట్టణంలో గల వివిధ పరిశ్రమల్లో పని చేయడానికి ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధికి వచ్చే మైగ్రేట్ లేబర్ అధిక సంఖ్యలో నివాసం ఉంటారని, సరైన గుర్తింపు కార్డ్ లేని వ్యక్తులను సరైన పత్రాలు లేని 42 బైక్స్, 3 ఆటోలను అదుపులోకి తీసుకున్నామన్నారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. చుట్టూ జరిగే నేరాల గురించి అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద, అపరిచిత వ్యక్తులపై నిఘా ఉంచాలన్నారు. అసాంఘీక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై జిల్లా పోలీసు శాఖ ఎస్-ఎన్ఏబి నెంబర్ 8712656777 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, పట్టణ ఇన్‌స్పెక్టర్ రమేష్, రూరల్ ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్, జోగిపేట సీఐ అనిల్, కొండాపూర్ సీఐ వెంకటేశం, సబ్-డివిజన్ ఎస్ఐలు, ట్రైనీ ఎస్ఐలు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న సీఎం కప్ జిల్లా స్థాయి ఆటల పోటీలు

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో సీఎం కప్ జిల్లా స్థాయి ఆటల పోటీలు బుధవారం మూడో రోజు విజయవంతంగా కొనసాగాయి. జిల్లా కలెక్టరేట్‌లోని బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, లక్ష్య సాధన దిశగా ముందుకు వెళ్లి జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో నిలపాలని కోరారు. డీఎస్పీ స్విమ్మింగ్ పూల్‌లో ఈతల పోటీలను టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు జావేద్ అలీ, డివైఎస్ఓ కాసిమ్ బేగ్, స్టేడియం గ్రౌండ్లో నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ పోటీలను మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్ ప్రారంభించారు. అనంతరం ఈతల పోటీలో గెలిచిన స్విమ్మర్స్‌కు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ ఖాసీం బేగ్, జిల్లా లైజనింగ్ ఆఫీసర్ ఫర్ స్టేట్ లెవెల్ జావిద్ అలీ, ఎస్ జి ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అమూల్య, స్విమ్మింగ్ కోచ్ శేషు కుమార్, కౌన్సిలర్ సోహెల్ అలీ, షర్ఫుద్దీన్, పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మిల్లులో పత్తి వ్యాన్ బోల్తా..

నవతెలంగాణ-వట్‌పల్లి



డ్రైవర్ మద్యం మత్తులో ఉండడంతో ధర్మకాంట వద్ద అదుపు తప్పి పత్తిలోడ్‌తో ఉన్న ఓ వ్యాన్ బోల్తాపడింది. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన మండల పరిధిలోని పోతులమ్మగూడ సరిహద్దు శివారు అల్లాదుర్గం మండలం చేవెళ్ల శివారులో గల సంగమేశ్వర కాటన్ మిల్లులో బుధవారం మధ్యాహ్నం జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మరువెల్లి గ్రామానికి చెందిన వ్యాపారి భూమన్న రైతుల వద్ద కొనుగోలు చేసిన పత్తిని కాటన్ మిల్‌కు తరలించారు. అయితే ఆ పత్తిలోడ్‌తో వెళ్తున్న వ్యాన్ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడు. సీసీఐ అధికారులు ఆ విషయాన్ని గమనించకుండా.. కాంటా వద్దకు వ్యానును అనుమతించారు. ఈ క్రమంలో వ్యాన్ ఒక పక్క కాంటా మీదికి.. మరోపక్క కిందికి పోవడంతో అదుపు తప్పి వ్యాన్ బోల్తాపడింది. పక్కనే ఉన్న వారు ఈ విషయాన్ని గమనించి అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

డీడీఎస్ మండల స్థాయి జీవ వైవిధ్య క్విజ్ పోటీలు



నవతెలంగాణ-జహీరాబాద్

డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ(డీడీఎస్) ఆధ్వర్యంలో జహీరాబాద్ మండల పరిధిలో గల ఉన్నత పాఠశాల విద్యార్థులకు జీవ వైవిధ్యం పై క్విజ్ పోటీని బుధవారం నిర్వహించారు.ఈ పోటీల్లో సిద్ధార్థ హై స్కూల్, జహీరాబాద్ జిల్లా పరిషద్ హైస్కూల్ (బాయ్స్), జహీరాబాద్ జిల్లా పరిషద్ హైస్కూల్ (గర్ల్స్), శాంతి నగర్ జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల మరియు మాణిక్ ప్రభు హై స్కూల్‌కు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. పాత పంటలు, చుట్టూ ఉన్న ప్రకృతి మరియు మరిచిపోతున్న పండగలను ముందు తరాలకు గుర్తు చేయాలనే ముఖ్య ఉద్దేశంతో డీడీఎస్ వారు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్టు ఎంఈఓ బసవరాజు తెలిపారు. ఈ పోటీలో సిద్దార్థ హై స్కూల్ కు చెందిన కె. హర్షిత, వి. అమూల్య, యం. రిశ్వంత్ రెడ్డి, పి.అరుణ్ ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. జహీరాబాద్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్. నందిని, బి. అశ్విని, కె. కావ్య, బి. ప్రశాంత్ రెండో బహుమతిని గెలుచుకున్నారు. పోటిలో విజేతలుగా నిలిచినా విద్యార్థులకు జహీరాబాద్ మండల్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

అమిత్ షా మనువాద వ్యాఖ్యలను ఖండించండి

- అమిత్ షా దేశప్రజలకు క్షమాపణ చెప్పాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మానిక్

నవతెలంగాణ-సంగారెడ్డి



కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను పార్లమెంటు సాక్షిగా అవమానించారని, ఎగతాళి చేసి అహంకారంగా మాట్లాడటాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర అధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు. ఈ మేరకు కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు అతిమేల మానిక్, కార్యదర్శి అశోక్ మాట్లా డుతూ.. అమిత్ షా అంబేద్కర్ పట్ల ఆర్ఎస్ఎస్ బీజేపీకి ఉన్న అవగాహనను వ్యక్తం చేశారని అట్టడుగు వర్గాల పట్ల వారి వైఖరిని చెప్పారన్నారు. దుర్మార్గమైన దారుణమైన అహంకార చర్యను అందరూ ఖండించాలన్నారు. ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ వద్ద నిరసన తెలపడం హర్షణీయమన్నారు. ఈ మతోన్మాద చర్యను కేవీపీఎస్ ఖండిస్తున్నదన్నారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలన్నారు. 'ఎన్నిసార్లు అంబేద్కర్ అని పదే పదే అతడిని స్మరించుకుంటారు.. దానికి బదులుగా ఏదో ఒక హిందూ దేవుడిని స్మరించుకుంటే మీకు 7 జన్మలకు స్వర్గం దక్కుతుంది' అని అనడం సిగ్గు చేట న్నారు. అలా అనటమే కాకుండా మాటి మాటికీ అంబేద్కర్ పేరు ఎత్తడం వీళ్లకు పెద్ద ఫ్యాషన్ అయిపోయిందని ఏగతా ళిగా మాట్లాడటం తగదన్నారు. ఎన్నికల ముందు అంబేద్కర్ పేరు జపం చేసి అధికారంలోకి వచ్చాక ఆయన పేరు ఎత్తకూడదని చెప్పటం సిగ్గు చేటన్నారు. నేటి మనువాద మతోన్మాద ప్రభుత్వంలో రాజ్యాంగంపై, ప్రభుత్వరంగ సంస్థ లపై దాడి జరుగుతుందన్నారు. ఈ దాడులను వ్యతిరేకిస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

30 ఏండ్లకు పైగా సేవ చేసిండ్రు..

నేటికీ తమ అనుభవాలు అందిస్తుండ్రు

పెన్షన్‌దారులు అందరికీ ఆదర్శప్రాయం

నవతెలంగాణ-అమీన్‌పూర్



30 ఏండ్లకు పైగా ప్రభుత్వానికి ప్రజలకు సేవ చేశారని, నేటికీ తమ అనుభవాలను అందరికీ అందిస్తున్నారని పెన్షన్‌దారులను ఉద్దేశించి అమీన్‌పూర్ కౌన్సిలర్ బాశెట్టి కృష్ణ, టీపీఆర్‌టీయూ పూర్వ ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్ తెలిపారు. జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అమీన్‌పూర్ అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వం అధ్యక్షతన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెన్షనర్లకు బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బాశెట్టి కృష్ణ, టీపీఆర్‌టీయూ పూర్వ ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్ మాట్లాడుతూ.. పెన్షన్‌దారులు అందరికీ ఆదర్శప్రాయులని, ఆయురారోగ్యాలతో సుఖ జీవనాన్ని గడపాలని ఆకాంక్షించారు. లయన్స్ క్లబ్ అమీన్‌పూర్ అధ్యక్షుడు లయన్ బి.కృష్ణాగౌడ్ సౌజన్యంతో 12 మంది సీనియర్ పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు ప్రమోద్ రెడ్డి టీఎస్‌జీఆర్‌ఈఏ కార్యదర్శి కే.నాగభూషణం, గౌరవ అధ్యక్షులు జే.ప్రభాకర్, సభ్యులు జి.లింగం, అంబదాస్, కే.శశిధర్, క్లబ్ కార్యదర్శి కే.నాగరాజు, కోశాధికారి కే.సిద్ధిరాములు, పి.సురేందర్,రమాకాంత్, సాగర్‌పాటిల్ పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడల్లో మండల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-గుమ్మడిదల

సీఎంకప్‌లో భాగంగా జిల్లా కేంద్రంలో జరిగిన వివిధ క్రీడల్లో మండల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. కానుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉష క్రీడలో రుచిత, రాంచరణ్ మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని, యస్విత, రంజిత్, సీమస్, మల్లికార్జున్,ప్రదీప్ చారి వారి వారి విభాగాల్లో ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ పతకాన్ని గెలుచుకున్నారు. కాగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు నీరజ అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు విజేత, రత్న ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం ఉమ్మడి మండలంలో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ దుర్గాప్రసాద్ తెలిపారు. గుమ్మడిదలలోని 132/33 కెవి సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా నేటి ఉదయం 11:00 గంటల నుంచి సాయంత్రం 03:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీఈ దుర్గ ప్రసాద్, జిన్నారం బొంతపల్లి ఏఈలు వెంకటేశ్వర్లు, రవీందర్‌లు తెలి పారు. ఈ క్రమంలోనే ఎయిర్ ఫోర్స్ అకాడమీ గుమ్మడిదల, జిన్నారం, బొంతపల్లి, ప్రకృతి నివాస్, కానుకుంట, గడ్డపో తారం నల్లవల్లి, ఎస్ఎస్ వన్, ఎస్ఎస్ టు, సోలక్‌పల్లి, శివానగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరా యం ఉంటుందన్నారు. ఇందుకు వినియోగదారులు, పారిశ్రామికవేత్తలు సహకరించాలని కోరారు.

ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా చేయాలి

- మున్సిపల్ చైర్మెన్ అశోక్ గౌడ్

నవతెలంగాణ-నర్సాపూర్



ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పనితీరు పారదర్శకంగా ఉండాలని మున్సిపాల్ చైర్మెన్ అశోక్ గౌడ్ అన్నారు. బుధవారం నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటి పన్నుల వసూలు వేగవంతం చేయుటపై మంచినీటి మోటార్ల నిర్వహణ నీటిని వృధా కాకుండా చేపట్టవలసిన చర్యలపై తగు సూచనలు ఇచ్చారు. వార్డు అధికారులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. తడి పొడి చెత్త సేకరణ మురికి కాలువలను తీసిన చెత్త మట్టిని వెంటనే తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, జూనియర్ సహాయకులు శ్రీనివాసరావు, బాబు, మురళి తదితరులున్నారు.

పేదింటి పెండ్లికి రమాకాంత్ రెడ్డి ఆర్థిక సాయం


నవతెలంగాణ-శివ్వంపేట



మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి పుల్లేర శివ్వయ్య, మైసమ్మ దంపతుల కుమారుని వివాహానికి తాజా మాజీ మండల వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, కొత్తపేట మాజీ సర్పంచ్ సాన్వి రమాకాంత్ రెడ్డి తన స్వంత డబ్బులు రూ.10 వేల ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ పేదింటి పెండ్లిలకు ఆర్థిక సాయం అందజేయడంలోనే ఎంతో సంతృప్తి ఉందని, సామాజిక సేవలో ముందుండాలన్నదే తన లక్ష్యమని అన్నారు. తన కుమారుని వివాహానికి ఆర్థిక సాయం అందించిన రమాకాంత్ రెడ్డి దంపతులకు పుల్లేర శివ్వయ్య దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ నర్సింహారెడ్డి, సుండు అశోక్, మంగళపర్తి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యంలో పాల్గొన్న పబ్బ మహేష్ గుప్త


నవతెలంగాణ-శివ్వంపేట



మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన బుర్ర సత్యనారాయణ గౌడ్ - స్వప్న దంపతుల ఆధ్వర్యంలో నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం తూప్రాన్ మండలం ఘనపూర్ ఎంజీ ఫంక్షన్ హాలులో బుధవారం జరుగగా జిల్లా పరిషత్ ఆర్థిక, ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు, శివ్వంపేట మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. వేడుక కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పెద్దపులి రవి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు హంసాన్ పల్లి నర్సింహా రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నాయిని దామోదర్ రెడ్డి, వెల్దుర్తి ఎస్ఐ రాజు, హెడ్ కానిస్టేబుల్ జనుముల నెల్లూరు, పిల్లుట్ల గ్రామ కమిటీ అధ్యక్షులు బొంది శ్రీనివాస్ గౌడ్, ధర్మస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మెన్ బాసంపల్లి శ్రీధర్ గౌడ్, మండల ప్రధానకార్యదర్శి గుల్లయ్యగారి సుదర్శన్, డాక్టర్ సంద్ర సుదర్శన్, బుర్ర అనిల్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు బబ్బురి వెంకటేష్ యాదవ్, ఉపాధ్యక్షులు పిల్లి శివకుమార్, కానిస్టేబుల్ బండారి నర్సిములు, రమేష్, మన్నెగల్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-పాపన్నపేట



మతిస్థిమితం సరిగా లేక ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఏడుపాయల ఆలయ సమీపంలోని మంజీరా నది ఒడ్డున బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం సంగారెడ్డి జిల్లా బిలాల్ పూర్ గ్రామానికి చెందిన బలుపాటి ఆనంద్ (33) కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత కొన్నిరోజులుగా మతిస్థిమితం కోల్పోయాడు. ఈనెల 15న ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. రాత్రి అయినా ఇంటికి తిరిగి రాలేదు. బుధవారం ఏడుపాయల ఆలయ సమీపంలోని మంజీరా నది ఒడ్డునా చెట్టుకు ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఉండటాన్ని అటుగా వెళ్లిన స్థానికులు గమనించారు. పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆనవాళ్లను బట్టి మృతి చెందింది ఆనంద్‌గా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమారులున్నారు. మృతుడి అన్న శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

గుండెపోటుతో సమగ్ర శిక్ష ఉద్యోగి మృతి

నవతెలంగాణ-మెదక్




విద్యాశాఖలోని సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె చేపట్టి తొమ్మిది రోజులైనా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆ శాఖ ఉద్యోగి 9వ రోజు గుండె పోటుతో హైమావతి మృతి చెందినట్లు మెదక్ యూనియన్ నాయకులు భాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మె నిరసనలో భాగంగా ఖమ్మం జిల్లా తీరుమలయ పాలెంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నటువంటి హైమావతి నిన్న రాత్రి హార్ట్ స్ట్రోక్‌తో హఠాన్మరణం చెందారు. వారికి సంతాపం తెలియజేస్తూ ఇకనైనా ప్రభుత్వం వెంటనే స్పందించి మాకు రెగ్యులరైజేషన్ చేయాలని కోరారు. ఇందులో భాగంగా ఈరోజు బతుకమ్మ ఆటపాటలతో తమ నిరసనను తెలియజేసిన సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులు, జిల్లా సమగ్ర శిక్ష అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి పాషా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, కోశాధికారి సంపత్, కేజీబీవీ ఎస్ఓలు, జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు ఉద్యమంలో పాల్గొన్నారు.

గుండెపోటుతో అమ్మయా నాయక్ మృతి

- లింగోజీగూడతండాలో అలుముకున్న విషాదఛాయలు

నవతెలంగాణ-శివ్వంపేట



మండలంలోని లింగోజీగూడ తండా పెద్ద నాయకుడు మాలోత్ అమ్మయ నాయక్ (50) బుధవారం ఉదయం గుండెపోటుతో మరణించాడు. ఉదయం నిద్ర లేచి తన ఇంటివద్ద చలికి మంట కాచుకుంటున్న సమయంలో ఒక్కసారిగా తీవ్రమైన గుండెనొప్పి రావడంతో కుటుంబసభ్యులు వెంటనే సూరారం మల్లారెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి ఆయన మృతి చెందినట్లు తండా వాసులకు తెలిపారు. నిరంతరం తండా అభివృద్ధికి కృషి చేస్తూ, అందరిలో కలుపుగోలుగా ఉండే ఆయన మృతితో లింగోజీగూడ తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతి పట్ల మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, పిల్లుట్ల మాజీ సర్పంచ్ పెద్దపులి రవి, లింగోజీ గూడ మాజీ సర్పంచ్ రవి నాయక్, చింత స్వామి, ఆలయకమిటీ మాజీ చైర్మెన్ బాసంపల్లి శ్రీధర్ గౌడ్, మండల ప్రధానకార్యదర్శి గుల్లయ్యగారి సుదర్శన్, తండా నాయకులు మాలోత్ గోపాల్, లాలు నాయక్, బాబు నాయక్, హెూబ్య నాయక్, లాల్ సింగ్ నాయక్ సంతాపం వ్యక్తం చేశారు.


ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని గుండారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును బుధవారం ఎంపీడీఓ ప్రవీన్ పరిశీలించారు. ప్రముత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అర్హులైన పేదలకు న్యాయం చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఎంపీడీఓ ప్రవీన్ పంచాయతీ కార్యదర్శి రమేశ్‌కు సూచించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన రాజంగారి నర్సయ్య (58) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. బుధవారం మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, నాయకులు నర్సింలు, లక్ష్మణ్, నాగరాజు, మల్లేష్,ప్రశాంత్, తదితరులున్నారు


నేడు సమగ్ర శిక్ష ఉద్యోగుల శాంతియుత నిరసన ర్యాలీ

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జిల్లా కలెక్టరేట్ ముందు బుధవారం ధర్నా శిబిరం వద్ద సమగ్ర శిక్ష జిల్లా అధ్యక్షులు. జారిగామ బాలకృష్ణ మాట్లాడుతూసమగ్ర శిక్షాలో పని చేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని గత కొన్ని రోజులుగా కలెక్టరేట్ వద్ద వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తు సమ్మె చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం సిద్దిపేట కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ముస్తాబాద్ చౌరస్తా నుంచి అంబేద్కర్ విగ్రహం పాత బస్ స్టాండ్ వరకు పెద్ద ఎత్తున శాంతియూత నిరసన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సిద్దిపేట జిల్లాలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు అందరూ విధిగా తరలి వచ్చి ర్యాలీ విజయవంతం చేయాలని సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జె.బాలకిషన్, ప్రధాన కార్యదర్శి డి.నవీన్ కుమార్, తదితర ఉద్యోగ సంఘ నాయకులు ఉన్నారు.

పసిపిల్లల జీవితాలు పౌల్ట్రీ ఫారాల పాలు

- బాల కార్మికులుగా పసిపిల్లలు
- పట్టించుకోని కార్మిక శాఖ
- పట్టించుకోవాలని పలువురు వేడుకోలు







నవతెలంగాణ-నిజాంపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన రాష్ట్రంలో రోజురోజుకు బాల కార్మికులు పెరిగిపోతున్నారు. ఒక పక్క బాల కార్మికులు లేని దేశంగా మారుస్తామని నాయకులు, అధికారులు పదేపదే చెప్తున్నారు. కానీ కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వలన బాల కార్మికులుగా పసిపిల్లలు రాష్ట్రంలో విపరీతంగా పెరిగిపోతున్నారు. పసి పిల్లల జీవితాలు పౌల్ట్రీ ఫారాల పాలు అవుతున్నాయని, ఇటుక బట్టీలలో పౌల్ట్రీ ఫారాలలో పనిచేయడానికి ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణ రాష్ట్రానికి వచ్చి పనిచేస్తున్నారు. మహా రాష్ట్ర, చత్తీస్గడ్, బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, లాంటి రాష్ట్రాల నుంచి అనేకమంది కూలీలు వచ్చి పనిచేస్తున్నారు. వారి పిల్లలను పౌల్ట్రీ ఫారాలలో పని చేపిస్తున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. పసిపిల్లలు వారి బంగారు భవిష్యత్తును దెబ్బతీసేవిధంగా, చదువుకోవాల్సిన వయసులో చదువుకోకుండా పనులు చేపిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధ నలకు వ్యతిరేకంగా పౌల్ట్రీ ఫాం యజమానులు కొంతమంది 14 సంవత్సరాల కంటే చిన్న పిల్లలతో పనులు చేయిస్తు న్నారు. మండల కేంద్రంలోని ఓం సాయి పౌల్ట్రీ ఫారంలో చిన్నపిల్లల చేత పనులు చేయిస్తున్నారు. పట్టించుకోవాల్సిన కార్మిక శాఖ అధికారులు మాత్రం ఇటు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని పలువురు వాపోతున్నారు. కార్మిక శాఖ అధికారులను వివరణ కోరగా చిన్నపిల్లల చేత పనులు చేయించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేయటం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి బాల కార్మికుల చేత పనులు చేయించకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వంతెన నిర్మించారు.. రోడ్డు మర్చారు

- రూ.12 కోట్లతో వంతెన నిర్మాణం
- మెదక్ జిల్లా వైపు 4 కిలోమీటర్ల రహదారి పూర్తయితేనే వంతెన ఉపయోగంలోకి
- రోడ్డు పూర్తయితే 40 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది





నవతెలంగాణ-పాపన్నపేట

మెదక్,కామారెడ్డి జిల్లాల మధ్య దూరాన్ని తగ్గించేందుకు రూ.33 కోట్ల వ్యయంతో మంజీర నదిపై భారీ వంతెన, కామారెడ్డి ల్లాలో రెండు వరుసల రహదారి నిర్మాణం పనులు దాదాపు పూర్తయింది. మెదక్ జిల్లా పరిధిలో రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో లక్ష్యం నెరవేరడం లేదు. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే 40 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ఇరు జిల్లాల మధ్య వ్యాపార సంబంధాలు పెరుగుతాయి. 2015లో వంతెన నిర్మాణానికి రూ.12 కోట్లు, కామారెడ్డి జిల్లాలోని తాండూర్ గేటు నుంచి తాండురు, వెంకంపల్లి మీదుగా వంతెన వరకు రెండు వరుసల రహదారి నిర్మాణం కోసం రూ.21 కోట్లు మంజూరు చేశారు. రోడ్డు నిర్మాణం కోసం విలువైన భూములు కోల్పోతున్నామని రైతులు కోర్టుకు వెళ్లడంతో కొంత కాలం పనులు జరగలేదు. పరిహారం ఇచ్చిన తరువాత పనులు చేపట్టారు. ఆటవీ వివాదంతో కొద్దిమేర పనులు ఆగిపోయినా మిగతా పనులు దాదాపు పూర్తయ్యాయి. మంజీర మీద భారీ వంతెన నుంచి ముద్దాపురం రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో లక్ష్యం నెరవేరడం లేదు. మెదక్ జిల్లాలోని ఏడుపాయల వన దుర్గమాత దర్శనానికి కామారెడ్డి జిల్లా నుంచి ప్రతి నిత్యం ఎంతో మంది వెళ్తుంటారు. రోడ్డు అందుబాటులోకి వస్తే రాకపోకలు సులభం అవుతాయి. మెదక్ జిల్లా వాసులు ముఖ్యంగా పాపన్నపేట, పెద్ద శంకరంపేట, టేక్మాల్, ఏడుపాయలకు వచ్చే భక్తులతో పాటు తదితర మండలాల ప్రజలు కామారెడ్డి జిల్లాలోని గోపాల్ పేట, ఎల్లారెడ్డి మండలానికి వెళ్లాలంటే మెదక్ మీదుగా దాదాపు 50 కిలోమీటర్లు ప్రయాణించాలి. ముద్దపూర్ వెంకంపల్లి మీదుగా మంజీరపై నిర్మించిన వంతెన ద్వారా వెళ్లగలిగితే కేవలం 10 కిలోమీటర్లే ఉంటుంది.

-రెండు జిల్లాల మధ్య సంబంధాలు మెరుగు

కామారెడ్డి, నిజాంబాద్ జిల్లా ప్రజలతో నిత్యం రాకపోకలు ద్వారా ఏడుపాయలకు వచ్చే భక్తుల సంఖ్య పెరిగి వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతుంది. మంజీర నదిపై వంతెన నిర్మాణం ఇక్కడి ప్రజల చిరకాల వాంఛ గతంలో కూడా ముద్దపురం వెంకంపల్లి మధ్యలో పుట్టి, నాటు పడవ, ద్వారా ప్రయాణం చేసేవారు. వంతెన పూర్తయితే ఎల్లారెడ్డి వైపు దగ్గరవుతుంది. దాదాపు 40 కిలోమీటర్ల మేర దూరభారం తగ్గుతుంది. మంజీర మీద వంతెన లేక ఎన్నో దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులుపడ్డారు. ఇప్పుడు వంతెన పూర్తయ్యింది. మెదక్ జిల్లాలో రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో ఆశలు ఆడియాసలయ్యాయి. మెదక్ ఎమ్మెల్యే చొరవ తీసుకొని రోడ్డు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఉప రాష్ట్రపతి, గవర్నర్ల పర్యటనకు ఏర్పాట్లు చురుకుగా సాగాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-కౌడిపల్లి / మెదక్



కృషి విజ్ఞాన కేంద్రంలో ఉప రాష్ట్రపతి జగదీప్ దన్ ఖాడ్, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన ఏర్పాట్లు చురుకుగా సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం తెలిపారు. మండలంలో తునికి కృషి విజ్ఞాన కేంద్రంలో సభా ప్రాంగణం, ఎలిప్యాడ్‌ను, సేంద్రియ ఉత్పత్తుల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయు స్థలాలను నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్, ఆర్అండ్‌బీ ఈ ఈ సర్దార్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ సంబాజీ దత్తాత్రేయ నస్కర్, కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ డాక్టర్ రవి కుమార్ సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఏర్పాట్లపై ప్రణాళిక బద్ధంగా అధికారులకు తగు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25న ఉప రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నర్ పర్యటన నేపథ్యంలో సమయం దగ్గర పడుతున్నందున ఏర్పాట్లు చురుకుగా సాగాలని విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు, ప్రభుత్వం తరపున చేస్తున్న ఏర్పాటులపై ప్రణాళిక బద్ధంగా వివరించారు. కౌడిపల్లి మండలం రైతుల భూముల్లో ఎలిఫాడ్స్ ఏర్పాటు చేయుచున్న సందర్భంలో కార్యక్రమం అనంతరం వారికి భూమిని వారికి అప్పజెప్పాలన్నారు. సేంద్రియ విధానం ద్వారా సాగు చేస్తున్న పంటలు వివరాలు రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు, ముఖ్య అతిథులను ఆకట్టుకునే విధంగా ఉండాలన్నారు. సేంద్రియ వ్యవసాయంపై 800 మంది రైతులు పాల్గొంటారు.

20న వికలాంగులకు ప్రత్యేక వైద్య శిబిరం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు

నవతెలంగాణ-మెదక్



దివ్యాంగులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయనున్నామని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ శిబిరంలో 9 మంది అనుభవజ్ఞులైన వైద్యాధికారులతో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. గత దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో దివ్యాంగులకు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందని సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డీఆర్‌డీఓ, డీడబ్ల్యుఓ అధికారుల సమన్వయంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దివ్యాంగుల ఆరోగ్య పరిరక్షణపై పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. మెదక్ జిల్లా ఆసుపత్రిలో ఈనెల 20 శుక్రవారం ఉచిత వైద్య శిబిరంలో ఈశ్వర్ దాస్ (జనరల్ సర్జన్), సురేందర్ (ఆర్థోపెడిక్,) పావని(స్త్రీ వైద్యనిపుణులు), డి కిరణ్ (ఈ ఎన్ టి), డాక్టర్ రాజేష్ (అప్తమా లజిస్ట్,), డాక్టర్ గ్రేస్ (ఫిజియోథెరపిస్ట్), డాక్టర్ ప్రదీప్ (మానసిక వైద్య నిపుణులు), మాధవి (డెంటల్ సర్జన్,) డాక్టర్ కరుణాకర్ (ఫిజియోథెరపిస్ట్, ఊపిరితిత్తులు శ్వాసకోస వ్యాధి నిపుణులు) నిష్ణాతులైన వైద్యులచే దివ్యాంగులకు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

పెత్తందారి వ్యవస్థకు ఎదురు తిరిగిన వ్యక్తి కేవల్ కిషన్

- జనవరి 26న 64వ వర్ధంతిని విజయవంతం చేయాలి
- జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ

నవతెలంగాణ-చేగుంట



పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి, పెత్తందారి వ్యవస్థకు అడ్డు తిరిగి పేదల బతుకుల్లో వెలుగు నింపిన వ్యక్తి కేవల్ కిషన్ అని జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ అన్నారు. మండలంలోని పోలంపల్లి గ్రామ శివారులో బుధవారం కేవల్ కిషన్ 64వ వర్ధంతి వేడుకలను డిసెంబర్ 26న జరిగే వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవల్ కిషన్ వర్ధంతిని కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా వేడుకలు జరుపుకోవాలని, ఆశయ సాధన దిశగా కొనసాగాలని అన్నారు. సాయుధ పోరాటంలో అమరుడైన వారి కుటుంబ సభ్యులైన కేవలం నందకిషోర్ ముదిరాజ్‌ను చైర్మెన్‌గా చేశామన్నారు. వేడుకలను మనమంతా ఒక సభ్యులుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శిలు తలారి బిక్షపతి, సంతోష్, మండల అధ్యక్షులు నాగభూషణం, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్, సంగం సభ్యులు సత్యం, చింతకాయల కిషన్, గడ్డమీద రఘుపతి, కర్ణం గణేష్, నర్సింలు, కేవలం కిషన్ వర్ధంతి కమిటీ చైర్మెన్ నందకిషోర్, తదితరులు పాల్గొన్నారు.

నగరం పంచాయతీని ఎస్సీలకు రిజర్వేషన్ చేయాలి

- ఎంపీటీసీ, సర్పంచి సీట్లను ఎస్సీలకు కేటాయించాలి
- ప్రభుత్వం మాకు ఒకసారి అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-నిజాంపేట



గత ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటులో భాగంగా మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని నగరం గ్రామాన్ని నూతన గ్రామ పంచయతీగా ఏర్పాటు చేశారు. గతంలో సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను ఎస్టీలకు కేటాయించారని, వచ్చే ఎన్నికల్లో ఈ గ్రామపంచాయతీని ఎస్సీలకు కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామ జనాభా 932. మొత్తం ఓటర్లు 630, అందులో పురుషులు 306, మహిళాలు 324 ఉన్నారు. ఎస్టీ ఓటర్లు 407, ఎస్సీ, బీసీ ఓటర్లు 223 ఉన్నారు. ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికలకు బరిలో నిలబడడానికి నర్సింలు, సురేష్, రాజు, ఉప్పలయ్య, అంతంపల్లి నరేష్, ఎల్లయ్య సుముకుతవ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా **నర్సింలు** మాట్లాడుతూ ఇప్పటికే నగరం గ్రామపంచాయతీలో మంచినీటి నల్లాలను విప్పుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నానని అందరూ నాకే సుముఖంగా ఉండి ఓటేసి నన్ను గెలిపిస్తారని నమ్మకంతో ఉన్నానని తెలిపారు. **సురేష్ :** నన్ను సర్పంచ్గా ఎన్నుకున్నట్లయితే అందరికీ పని చేస్తానని ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉండి పని చేస్తానన్నారు. **రాజు యువకుడు:** యువత మొత్తం నాకు అనుకూలంగా ఉందని నన్ను గెలిపించినట్లయితే నగరం గ్రామపంచాయతీ రూపురేఖలనే మారుస్తానన్నారు. **ఉప్పలయ్య:** ఇంతకు ముందు ఉప సర్పంచ్‌గా ఉండి ప్రజలకు అనేక సేవలు అందించానని సర్పంచ్‌గా గెలిపించినట్లయితే ఇంకా అభివృద్ధి బాగా చేస్తానన్నారు. **అంతంపల్లి నరేష్:** ప్రస్తుతం లెక్చరర్‌గా పని చేసుకుంటూ విద్యార్థులను ఏ విధంగా సక్క దిద్దుతున్నానో అదేవిధంగా నగరం గ్రామాన్ని కూడా మంచి అభివృద్ధి దిశలో పయనించే విధంగా పనిచేస్తానన్నారు. **ఎల్లయ్య:** సర్పంచ్‌గా నన్ను గెలిపించి నట్లయితే నగర గ్రామాభివృద్ధికి పాటుపడుతానని అందరి తో కలిసి మెలిసి పని చేస్తానన్నారు. ఏదిఏమైనాప్పటికీ నగర గ్రామ వాసులు ఒక మంచి సర్పంచ్‌గా ఎన్నుకొని మా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామంటున్నారు.

ఏడుపాయలకు టెండర్ల ద్వారా ఆదాయం రూ.2.56 కోట్లు

నవతెలంగాణ-పాపన్నపేట



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల దేవస్థానం వద్ద 2025 ఏడాదికి వివిధ వస్తువులు అమ్మడానికి, వస్తు వులను సేకరించడానికి టెం డర్లు నిర్వహించగా బుధవారం రూ.2.56 కోట్ల ఆదాయం దేవస్థానానికి సమకూరింది. కొబ్బరికాయలు అమ్ముకోవడా నికి టెండరు నిర్వహించగా మెదక్ పట్టణానికి చెందిన లింగోజి రూ.ఒక కోటి పదకొండు లక్షల ఇరవై వేలు (1,11,20,000) అత్యధిక వేలం పాట పాడి టెండర్ దక్కించుకున్నారు. ఒడిబియ్యం సేకరణకు సంబంధించి నాగసానిపల్లికి చెందిన జీవన్ రెడ్డి రూ. ఒక కోటి 9 లక్షల 50వేల (1,09,50,000) అత్యధిక వేలం పాటపడి దక్కించుకున్నారు. పూజా సామాగ్రి అమ్మకానికి సంబంధిం చి నాగసానిపల్లి గ్రామానికి చెందిన బొందల నర్సింలు గౌడ్ రూ.17 లక్షలు, తలనీలాలకు సంబంధించి మూడు నెలల కాలపరి మితితో ఖమ్మంకు చెందిన దుర్గారావు రూ. 8.30 లక్షలకు అత్యధిక వేలం పాట పాడి దక్కించుకున్నారు. కాగా ఇదివరకే ఎగ్జిబి షన్‌కు సంబంధించి రూ.9.60 లక్షలకు ఆర్కే అమేజ్మెంట్ హైదరాబాద్ వారు, చెప్పుల స్టాండ్‌కు సంబంధించి రూ.ఒక లక్ష 15 వేలు మెదక్ పట్టణానికి చెందిన అరవింద్ అత్యధిక వేలంపాటపడి దక్కించుకున్నారు. దేవస్థానం కార్యని ర్వహణాధికారి చంద్రశేఖర్ వెల్లడించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ స్పెషల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, ఆలయ సిబ్బంది, టెండర్ దారులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్

నవతెలంగాణ-నార్సింగి



మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదక ద్రవ్యాల దుష్పరిణామాలుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అహ్మద్ మాట్లాడుతూ యువత, చెడు స్నేహాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తును అలవాటు చేసుకుని తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోకూడదని సూచించారు. మాదక ద్రవ్యాలు వాడకం వలన శరీర అవయవాలు చెడి పోతాయని, ఆరోగ్యం దెబ్బతిని అనేక ప్రాణాంతక వ్యాధుల బారిన పడతారని అన్నారు. మత్తు పదార్థాలు వాడే వ్యక్తులు మానసికంగా చాల కృంగిపోతారని, నాడీ వ్యవస్థ పై ప్రభావం పడి ఆరోగ్యం క్షీణించి జీవితం దయనీయంగా మారుతుందన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ చాలా కీలక మైనదని యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలన్నారు. ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు పాటిస్తూ చక్కగా చదువుకొని దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని, తమ జీవితాన్ని బంగారు మయంగా మార్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల వ్యవహార శైలిని పరిశీలిస్తూ ఉండాలని, చెడు స్నేహాలకు వ్యసనాలకు అలవాటు పడకుండా జాగ్రత్త పడాలని అన్నారు. పాఠశాల, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అంగడికిష్టాపూర్ పాఠశాల

నవతెలంగాణ-మర్కుక్



కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అంగడికిష్టాపూర్ పాఠశాల పనిచేస్తుందని పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అంగడి కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ అద్వర్యంలో గ్రంథాలయ పుస్తకాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల పనిచేయటం ఎంతో గర్వకారణమన్నారు. వచ్చే ఫిబ్రవరి మాసంలో మళ్ళీ వచ్చి పాఠశాలలకు లాప్టాప్ బహుకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల కిషన్, ఉపాధ్యాయులు హారిక, సంతోషిమాత, రామకృష్ణారెడ్డి, విద్యార్థులు, తదితరులున్నారు

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

- మాజీ ఎంపీపీ పాండు గౌడ్

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన పెద్ద బోయిని మైత్రికి రూ.60వేల సిఎం సహాయ నిధి చెక్కును మాజీ ఎంపీపీ పాండు గౌడ్ బుధవారం అందజేశారు. ఆయన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్, మాజీ మండల యూత్ ప్రెసిడెంట్ కరుణాకర్, జుట్టు సుధాకర్, మ్యాకల శ్రీనివాస్, మల్లేష్, స్వామయ్య తదితరులున్నారు.

మెరీడియన్‌లో రోబోటిక్‌గాల ఎక్స్‌పో ప్రారంభం

- ఎంఈఓ రాజ ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



మెరిడియన్ పాఠశాలలో నిర్వహిస్తున్న మెరీడియన్ రోబోటిక్ గాల ఎక్స్‌పో ను సిద్దిపేట ఎంఈఓ రాజ ప్రభాకర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులు చేసిన అడ్వాన్స్ ప్రోగ్రామ్స్‌కు సంబంధించిన ఎగ్జిబిట్లు, సీరియస్ సర్క్యూట్స్, టాకింగ్ రోబో, మినీ రోబోటిక్ కార్, హ్యూమానియిడ్ రోబో, ప్లానిటోరియం, విద్యార్థులు తయారు చేసిన వస్తువులు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ టెక్నాలజీకి అనుగుణంగా ఆలోచించే విధానాన్ని మార్చుకోవాలని, నూతనంగా కొత్త ఆవిష్కరణలు మీరు కూడా చేయాలని విద్యార్థులను కోరారు. ప్రిన్సిపల్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు టెక్నాలజీకి సంబంధించి అవగాహన కల్పిస్తూ, నిత్యజీవితంలో టెక్నాలజీ అనేది ఏ విధంగా ఉపయోగపడుతుందో విద్యార్థులకు తెలిపారు. పాఠశాలలో రోబోటిక్ ల్యాబ్ ను ఏర్పాటు చేయడానికి కూడా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి, రాజా వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్తీ కల్లు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

- డీటీఎఫ్ సీఐ శ్రీధర్

నవతెలంగాణ-మర్కుక్



కల్తీ కల్లు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని డీటీఎఫ్ సీఐ శ్రీధర్ హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని కర్కపట్ల గ్రామంలో కల్లు దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనాలు కలిపి కల్తీ కల్లు విక్రయించే వారిపై పీడీ యాక్ట్, అబ్కారీ చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గంలోని కల్లు విక్రయించే అన్ని దుకాణాలను తనిఖీ చేసి ప్రతి నెల నివేదిక పంపాలని సీఐ, ఎస్ఐలకు సూచించారు. అనంతరం కల్లు నిర్వహణకు సంబంధించిన లైసెన్సలను తనఖీ చేసి కల్లు యజమానులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ స్వామి ,సిబ్బంది ,తదితరులున్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని లద్నూర్, గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో రామ్మోహన్, బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో కూలీలకు తగు సూచనలు చేశారు. అదేవిధంగా ఉపాధి హామీ చట్టంలో హార్టికల్చర్ కింద మంజూరైన మామిడి తోటలను పరిశీలించినట్లు తెలిపారు. గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ సర్వేను పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీ పరశురాం, టీఏ వెంకటమ్మ , ఫీల్డ్ అసిస్టెంట్ పరిసరాములు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-మద్దూరు



మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు షిరిడి సాయిబాబా టెంపుల్ ట్రస్ట్ హైదరాబాద్ సహకారంతో తౌటి భూమయ్య విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రత్యేకమైన స్టడీ మెటీరియల్ అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల స్టడీ అవర్ సమయంలో స్నాక్స్ అందించడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వరదరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర శర్మ, ఉపాధ్యాయులు సర్వర్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

నేడు సైక్లింగ్ పోటీలు.. ఎంపికలు

- సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, వెంకట నరసయ్య

నవతెలంగాణ-సిద్దిపేట



సీఎం కప్పు క్రీడల్లో భాగంగా నేడు రంగనాయక సాగర్ వద్ద సైక్లింగ్ పోటీలు, ఎంపికలు నిర్వహిస్తున్నట్లు సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, వెంకట నరసయ్య తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ అండర్ 16, 18, స్త్రీ, పురుషుల విభాగంలో మాస్ ట్రాక్, టైం ట్రావెల్ ఈవెంట్‌ల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఇన్చార్జి డివైఎస్ ఓ జయదేవ్ ఆర్య సూచనలతో రంగనాయక సాగర్ వద్ద క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా క్రీడాశాఖ ఆధ్వర్యంలో క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలతో పాటు, భోజన వసతిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్రీడాకారులు ఉదయం 9 గంటల వరకు రంగనాయక సాగర్ వద్దకు చేరుకోవాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-మర్కుక్



విద్యుత్ వినియోగదారులకు, రైతులకు విజ్ఞప్తి నేడు అనగా గురువారం పాములపర్తి సబ్ స్టేషనులో మరమ్మత్తుల కారణంగా ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 2:00, గంటల వరకు 3 ఫేస్ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పాడుతుందని మర్కుక్ విద్యుత్ ఏఈ సుధీర్ తెలిపారు. మండలంలోని పాములపర్తి, పాతూరు, ఇప్పలగూడెం, గ్రామాల రైతులు,ప్రజలు, సహకరించ గలరని కోరారు.

20న సిద్దిపేటలో అష్టావధానం

నవతెలంగాణ-సిద్దిపేట

ఈ నెల20న ఉదయం పది గంటలకు సిద్దిపేటలోని హరిహర రెసిడెన్సి సమీపంలో గల లలిత చంద్రమౌళీశ్వర క్షేత్రం మాస ఉత్సవాలను పురస్కరించుకొని పూజలు, హెూమాలు, వైదిక కార్యక్రమాలతో పాటు సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా ఆవరణలో అష్టావధాన కార్యక్రమం కలదని నిర్వాకులు పండరి రాధాకృష్ణ తెలిపారు. మళ్ళీ మాసోత్సవం సందర్భంగా అష్టావధానంను అవధాని ములగ అంజయ్యచే నిర్వహించడం జరుగుతుందన్నారు. అష్టావధాన కార్యక్రమానికి కవులు, రచయితలు, సాహితీ ప్రియులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

చలో రాజ్ భవన్ తరలిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

ఏఐసీసీ పిలుపులో భాగంగా టీపీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమానికి తరలి వెళ్తున్నట్లు కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అమెరికాలో అదానీపై నమోదైన కేసుల్లో జేపీసీ విచారణ, మణిపూర్‌లో ప్రధాని మోడి పర్యటించకపోవడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలోహైదరాబాద్‌లో జరిగిన చలో రాజ్ భవన్ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా నుంచి పాల్గొనడానికి తాము వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొమ్మల యాదగిరి, కాలీముద్దీన్, మార్క సతీష్, గోపి కృష్ణ, ముద్దం లక్ష్మి తప్పట శంకర్, కొంగ సాంబమూర్తి, చెంది శ్రీనివాస్, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండలం దుద్దెడ శివారులో మోటర్ సైకిల్ అదుపుతప్పి కింద పడి ఇద్దరికీ గాయాలైన సంఘటన బుధవారం జరిగింది. మహ్మద్ అక్బర్, మహ్మద్ రియన్ అనే ఇద్దరు మోటార్ సైకిల్ పై హైదరాబాద్ నుంచి సిద్దిపేటకువెళ్తుండగా దుద్దెడ శివారులో మలుపు వద్ద అదుపుతప్పి కింద పడిపోయారు. దాంతో వారికి గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న108 అంబులెన్స్ సిబ్బంది గణేష్, శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

అధికారుల అండతోనే మట్టి తరలింపు

- రేబర్తి వంగపల్లి గ్రామాల మాజీ ఎంపీటీసీ కూరెళ్ళ రాజు గౌడ్

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని వంగపల్లి గ్రామంలోని ఎల్లమ్మ కుంటలో ఓ కాంట్రాక్టర్ ఇరిగేషన్, రెవెన్యూ, అధికారుల అండదండలతోనే కుంటలో నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్నాడని రేబర్తి, వంగపల్లి, గ్రామాల మాజీ ఎంపీటీసీ కూరెళ్ళ రాజు గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ కుంటలో నుంచి మట్టి తీస్తే ఇరిగేషన్ అధికారుల పర్మిషన్ తీసుకొని తీయాల్సిన కాంట్రాక్టర్ ఎలాంటి పర్మిషన్ లేకుండా గత నాలుగు రోజుల క్రితం నుంచి మట్టి తీసుకువెళ్లాడని తెలిపారు. ఈ విషయంపై మాకు సంబంధం లేదని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకొంటూ కాంట్రాక్టర్‌కు వత్తాసు పలుకుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

నాడు అలా.. నేడు ఇలా



- మారిన ఎంఆర్సీ భవన రూపురేఖలు
- రూ.50వేల సొంత ఖర్చులతో రంగులు వేయించిన ఎంఈఓ రంగ
- దాతల సహకారంతో 106 కుర్చీలు
- ఇంకా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న భవనం



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలం ఏర్పడి 8 ఏండ్లవుతుంది. ఇప్పటికీ మండలంలో సొంత ప్రభుత్వ ఆఫీసులు లేక అధికారులు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న ఆఫీసుల్లో సరైన సౌకర్యాలు లేక అధికారులు అక్కన్నపేటలో పని చేయాలంటేనే జంకుతున్నారు. అలాంటి వాటిల్లో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది ఎమ్మార్సీ భవనం. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించినటువంటి పనులన్నింటినీ ఇక్కడి నుంచి మానిటరింగ్ చేస్తారు. అలాంటి ఈ భవనంలో కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా లేక అనేక సమస్యలతో కొట్టుమిట్టారుకున్న తరుణంలో నూతనంగా మండల విద్యాధికారిగా బాధ్యతలు తీసుకున్న ఎంఈఓ రంగ నాయక్ దాని రూపురేఖలు మార్చేశారు. మురికి కూపంలా ఉండే బిల్డింగుకు సొంతంగా రూ.50వేల ఖర్చు పెట్టి, రంగులు వేయించారు. అంతేకాకుండా దాతల సహకారంతో 106 కుర్చీలను కూడా సమకూర్చి పెట్టారు. ఇలా మండలంలో ఏ పాఠశాల్లో ఇబ్బందులు ఉన్న ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడమే కాకుండా, తనకు చేతనైనంత సాయం చేస్తూ ముందుకు వెళుతున్నారు.

-తీరని సమస్యలు ఇంకెన్నో..!

మండలం ఏర్పడినప్పటి నుంచి పట్టించుకున్న వారు లేరు. కానీ కొత్తగా వచ్చిన మండల విద్యాధికారి పట్టుదలతో కొన్ని పనులు చేయించడంతో పలువురు ప్రశంసిస్తున్నారు. కానీ ఇంకా సమస్యలు ఉన్నాయని వారు అంటున్నారు. ముఖ్యంగా మంచినీటి సౌకర్యం, ఫర్నిచర్‌ను అందించాలని కోరుతున్నారు. అంతేకాకుండా భవనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి, చుట్టూ మట్టి పోయించాలని తెలియజేస్తున్నారు. అలాగే ప్రొజెక్టర్, ఫర్నిచర్ టేబుల్స్ అందించాలి. అటెండర్, స్కావెంజర్స్ ను అందించాలని ప్రభుత్వానికి పలువురు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

- 16మందికి రూ.8వేలు జరిమానా
- గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్



మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి అన్నారు. బుధవారం మద్యం సేవించి వాహనాలు నడిపిన 16 మందికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికమయ్యాయన్నారు. గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 16 మందికి,రూ.8వేలు జరిమానా విధించిందిచమన్నారు. సిబ్బందితో గత కొన్ని రోజుల గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతాలలో వాహనాలు తనిఖీ నిర్వహించమన్నారు. 16మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా బ్రీత్ ఎనలైజర్ తో నిర్ధారణ చేశామన్నారు. విచారణ చేసి జరిమాన విధించారన్నారు. రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులను వెంటనే రద్దు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, కాముని గోపాలస్వామి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్/సిద్దిపేటఅర్బన్

జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం బెజ్జంకి మండలం గుగ్గిళ్ళ, పోతారం గ్రామాల పరిధిలో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారి రహమాన్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ళబండి శశిధర్ మాట్లాడుతూ జిల్లాలోని బెజ్జంకి మండలం గుగ్గిళ్ళ, పోతారం గ్రామాల శివారులో నిర్మిస్తున్న ఇథనాల్ కంపెనీ వలన చుట్టూ 10 గ్రామాల పరిధిలో భూసారం దెబ్బతిని పంటలు పండక ఎడారిగా మారే అవకాశం ఉందన్నారు. ఈ కంపెనీ నుంచి వెలువడే విషవాయువుల వలన ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. భూగర్భజలాలు అడుగంటి పోయి త్రాగునీరు, సాగునీరు పంటలపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కంపెనీ పరిధిలోని గ్రామాల ప్రజలు నిరసనలు తెలియజేస్తున్నా కంపనీ యాజమాన్యం పట్టించుకోకుండా పనులను కొనసాగిస్తుందన్నారు. కంపనీ అనుమతులు రద్దు చేయాలన్నారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, బెజ్జంకి మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, జాలిగాపు శిరీష, నాయకులు బొమ్మిడి సాయి కృష్ణ, సంఘ ఎల్లయ్య, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్పీలకు జీఓ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలి

- ఉద్యోగ భద్రత కల్పించాలి
- పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఆర్పిలను రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్ చేస్తు బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టరేట్ ఏఓ రెహమాన్‌కి, మెప్మా పిడికి డిమాం డ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థలో సుమారు 6వేల మంది ఆర్పీలుగా కొనసా గుతున్నారు. మున్సిపాలిటీ ఉన్న అనేక పనులు చేస్తే ఇచ్చే జీతం కేవలం రూ.6వేలు. కొత్త కొత్త సర్వేల పనులు పెట్టి పనిభారం పెంచుతున్నారు. ఆర్పిలకు జీఓ నెం.60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి ఆర్పిలకు రూ.10 లక్షల సాధారణ బీమా సౌకర్యం కల్పించా లని, ఆర్పిలకు ప్రతినెలా రెగ్యులర్గా వేతనాలు ప్రభుత్వమే వారి వ్యక్తిగత ఖాతాల ద్వారా చెల్లించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఆర్పీలకు ప్రభుత్వం ఒకేరకమైన డ్రస్ కోడ్, హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఈ పరిస్థితుల్లో ఆర్పిల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, యూనియన్ జిల్లా కార్యదర్శి పుట్ట సుభద్ర, కవిత, పద్మ, లత, మనోహరి, శ్యామల, మమత, జగదీశ్వరి, ఎస్.లక్ష్మీ, కల్పన, శ్రీలత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

ఆర్పిలందరికీ జీవో నెంబర్60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని, బకాయి పడిన జీతాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ మెప్మ ఆర్పీల సంఘం సీఐటీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.సుభద్ర డిమాండ్ చేశారు. తెలంగాణ మెప్మా ఆర్పి ల సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్పీలకు వేతనాలు ఇవ్వకుండా పెంచకుండా వేధింపులకు మానసికపరమైన ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆవేదన చెందారు. పట్టణంలో నివాసం వలన ప్రతిరోజు ఖర్చులు, అవసరాలు పెరుగుతున్నాయని జీతాలు లేకుండా ఇలా బతకడం ఎలా అని ప్రశ్నించారు. ప్రభుత్వ వెంటనే జోక్యం చేసుకోని సమస్యలు పరిష్కరించాలని, రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, గుర్తింపు కార్డులు, యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, ఆర్పీల సంఘం నాయకులు కల్పనా, పద్మ, ఫాతిమా, మనోహరి, లావణ్య, సుధారాణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

నవతెలంగాణ-కొండపాక

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం శాంతియుత ధర్నాకు బయలుదేరిన కార్మికులను ఎక్కడికక్కడ అక్రమ అరెస్టులు చేయడంతో బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి దుద్దెడలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాలనర్సయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బర్మ కొమురయ్యలు మాట్లాడుతూ రాజరిక పరిపాలన వదిలి ప్రజా కార్మిక హక్కుల కోసం పనిచేయాలన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కార్మికులపై ఉక్కు పాదం పెట్టడం ఏంటని మండిపడ్డారు. అక్రమ అరెస్టులు చేసి నిర్బంధాలను విధిస్తే ఉద్యమాలు ఆగుతాయనుకోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికుల ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి పనిచే స్తున్న కార్మికులందరినీ గుర్తించి కనీస వేతనం రూ. 26వేలు అమలు చేసి ప్రభుత్వమే గ్రాండ్ విడుదల చేసి కార్మికుల అకౌంట్లో వేయాలని కోరారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ప్రమాద బీమా ప్రభుత్వమే చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రమాద బీమా రూ.10 లక్షలు వెంటనే చెల్లించాలని, తదితర సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కారం చేయాలన్నారు. లేని పక్షంలో 27న మండల కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు ఉంటాయని, 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శి పల్లె శ్రీనివాస్ జాలిగామ ప్రభాకర్ మండల నాయకులు కొమ్ము నరసింహులు, పిల్లి లచ్చవ్వ మల్లవ్వ, బాలవ్వ, లక్ష్మి నరసవ్వ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభల కరపత్రం విడుదల

నవతెలంగాణ-మిరుదొడ్డి



మండల కేంద్రంలో ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభలకు సంబంధించి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మొగుళ్ళ ఐలయ్య మాట్లాడుతూ డిసెంబర్ 23, 24, 25 తేదీల్లో సిద్దిపేటలో జరిగే ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థిని, విద్యార్థులు విచ్చేసి ఈ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ విద్యార్థి సంస్థగా అఖిల భారత విద్యార్థి పరిషత్ ఎదిగిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఏబీవీపీ విద్యార్థులను ముందుండి నడిపించి ఉద్యమానికి ఊపిరి పోసి తెలంగాణ సాధించడంలో కీలక పాత్ర పోషించింది. ఈ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యల పైన ఎనలేని పోరాటాలు చేసి వారి సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ కృషిచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ రాజు, బోయిని చంద్రకుమార్, కుమ్మరి సురేష్, గొల్ల విజయ్ కుమార్, పెద్ద కురుమ కరుణాకర్, హరివిష్ణు, సుతారి అంజి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలి

- రసాయన మందల వాడకం తగ్గించాలి
- సేంద్రీయ వ్యవసాయంతో పర్యావరణానికి మేలు
- సిద్దిపేటఅర్బన్ మండల ఏఓ శ్రీనాథ్

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

సేంద్రీయ పదార్థాలతో పాటు జీవన ఎరువులను ఉపయోగించుకొని నేలలోని పోషకాలు పంటలకు సమగ్రంగా అందే విధంగా నేల, నీరు, వాతారణం కాలుష్యానికి గురి కాకుండా నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ పంటలను పండించడమే సేంద్రియ వ్యవసాయం. రసాయన ఎరువుల, పురుగు మందుల వినియోగం క్రమక్రమంగా తగ్గిస్తూ సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయాల్సిన అవసరం ఉందని, సేంద్రియ వ్యవసాయంకు ప్రాధాన్యత ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి శ్రీనాథ్ సూచిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ మండలం వ్యాప్తంగా 14,355 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తుండగా వీటిలో ఒక్క శాతం విస్తీర్ణంలో కూడా సేంద్రియ పద్ధతిలో సాగు చేయడం లేదు.

-సేంద్రియ వ్యవసాయం వల్ల లాభాలు

మంచి పోషక విలువలు కలిగిన పంట ఉత్పత్తులు లభిస్తాయి. సేంద్రియ పద్ధతిలో సాగు చేసే పంటలు రోగాలు, పురుగుల ఉధృతిని తట్టుకొనే శక్తిని కలిగి ఉంటాయి. పురుగు మందుల వాడకం ఉండదు కాబట్టి వాతారణ కాలుష్యం తగ్గుతుంది. రసాయన ఎరువుల వాడక ఉండదు కాబట్టి నేల ఆరోగ్యం మెరుగుపడి నేలలోని పోషకాలు మొక్కలకు సమగ్రంగా అందుతాయి. సేంద్రియ పద్ధతిలో పండించిన పంటలకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉండి అధిక ధర వస్తుంది. సహజంగా దొరికే జీవ వ్యర్థాల ద్వారా జీవ ఎరువుల ద్వారా చేసే వ్యవసాయం కాబట్టి ఖర్చు తగ్గుతుందివిత్తనాలను జీన్ మాడిఫైడ్ చేయాల్సిన అవసరం ఉండదు. తద్వారా జీవ వైవిధ్యం కాపాడబడుతుంది. అదేవిధంగా రసాయన వ్యవసాయం వల్ల కలిగే నష్టాల గురించి సవివిరంగా వివరించారు.

విద్యార్థి విజ్ఞాన్ మంతన్ జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ పరీక్షలు

నవతెలంగాణ-మర్కుక్



విద్యార్థి విజ్ఞాన్ మంతన్ 2024 జాతీయస్థాయిలో అతిపెద్ద సైన్స్ టాలెంట్ పరీక్షలు ఇటీవల నిర్వహించారు. వీటిని బుధవారం దామరకుంట విద్యార్థిని 8వ తరగతి చదువుతున్న దాల్ పూజ జూనియర్‌లో తృతీయ స్థానంలో విజయం సాధించింది. ఈ సందర్భంగా మర్కుక్ మండల విద్యాధికారి ఏ.వెంకట రాములు ఆ విద్యార్థిని అభినందిస్తూ ప్రశంసా పత్రమును, మిగతా విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి విజ్ఞాన్ మంతన్ పాఠశాల కోఆర్డినేటర్ వై చిన్న బ్రహ్మయ్య భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులను అభినందించారు. స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్లో 2024, జాతీయస్థాయి వినూత్న ఆలోచనలు సేకరణలో భాగంగా పాఠశాల ఆరు టీమ్స్ ద్వారా, 6 వినూత్న ఐడియాలను, ప్రాజెక్ట్ నమూనాలను ఆన్లైన్లో పొందుపరిచిన 18 మంది విద్యార్థులకు గైడ్ టీచర్ వై చిన్న బ్రహ్మయ్యకి ప్రశంసా పత్రంలను అందజేశారు. వీరు పొందుపరిచిన ఆలోచనలు, వినూత్న ఆలోచనలో ఎంపిక అయినట్లయితే ,ఆ ప్రాజెక్టు అభివృద్ధి కోసం రూ.1,20,000 , రూ.1,50,000 వరకు కేంద్ర ప్రభుత్వము మంజూరు చేస్తుందని తెలియజేశారు .దామరకుంట పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పి. బాల్ రెడ్డి ,ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు, తదితరులున్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నమూనా గ్రామసభ

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థులు బుధవారం నమూనా గ్రామసభ (మాక్ గ్రామసభ) నిర్వహించారు. ఈ గ్రామసభ విద్యార్థుల ప్రదర్శనలో ఆరో తరగతి విద్యార్థులైన లాస్విత్ సర్పంచ్‌గా, శ్రావ్య ఉపసర్పంచ్ గా,శ్రీజ ఎంపీడీవో గా, మైత్రి ఎంపీటీసీగా, సాయి కృష్ణ పంచాయతీ సెక్రటరీగా, శివ సాయి వర్షిత్, తహసీల్దార్‌గా, రోహన్ మండల వ్యవసాయ అధికారిగా, వైష్ణవి ఆరోగ్య అధికారిగా పాత్రలు పోషించారు. వార్డు సభ్యులుగా విష్ణువర్ధన్ ,శ్రీమాన్ ,లాస్య ,సారా పాత్రలు పోషించారు. గ్రామస్తులుగా భార్గవ్, అక్షయ , సాత్విక పాత్రలను పోషించారు. ఈ గ్రామసభ ప్రదర్శనలో విద్యార్థులు గ్రామంలోని మంచినీటి సమస్య, ఆరోగ్య సమస్యలు, పచ్చదనం పరిశుభ్రత, గ్రామంలో ఉపాధి సౌకర్యాలు, మొదలైన వాటిని చర్చించారు. గ్రామస్తులు అడిగినా ప్రశ్నలకు ప్రజాప్రతినిధులుగా ఉన్న విద్యార్థులు చక్కగా సమాధానాలు ఇచ్చారు. అధికారులుగా నటించిన విద్యార్థులు, గ్రామస్తులకు అనేక అంశాలపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రామస్వామి మాట్లాడుతూ విద్యార్థులలో అవగాహన పెంచడా నికి ఇటువంటి ప్రదర్శనలు చాలా ఉపయోగపడతాయని , అంశాలపై ప్రాక్టికల్ లాగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

జీవశాస్త్ర ప్రతిభా పరీక్షలో రాష్ట్రస్థాయికి ఎన్నికైన విద్యార్థులు

నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లాలో నిర్వహించిన జీవశాస్త్ర ప్రతిభా పరీక్షలో ప్రతిభ చాటిన విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు జిల్లా సైన్స్ అధికారి, జీవశాస్త్ర సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ తెలిపారు. బుధవారం స్థానిక టీటీసీ భవన్‌లో జిల్లాస్థాయి ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సైన్స్ రంగంలో రాణిస్తే దేశ వ్యాప్తంగా అనేక అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరీక్షల విభాగం కార్యదర్శి శౌకత్ అలీ, సిద్దిపేట అర్బన మండల విద్యాశాఖ అధికారి రాజ ప్రభాకర్ రెడ్డి , కొమురవెల్లి మండల విద్యాశాఖ అధికా రి రమేష్ హాజరైనారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి వంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలని, శాస్త్రీయ విజ్ఞానాన్ని పొందాలని, ప్రతి విషయాన్ని కూడా సైన్స్ కోణంలో ఆలోచించాలని తెలిపారు. ఈ పరీక్షలో ఇంగ్లీష్ మీడి యంలో వేణు(ఇర్కోడ్ ఆదర్శ పాఠశాల) ప్రథమ స్థానం, ద్వితీయ స్థానంలో మర్పడగ విద్యార్థిని అభివర్షిక, సంజన నిలిచారు. తెలుగు మీడియంలో భువన (చికోడు పాఠశాల) ప్రథమ స్థానం, సంజన (వెలుకటూర్ పాఠశాల) ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రధాన కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర బాధ్యులు అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మాధవి, లింగ శ్రీనివాస్, జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాన్ విల్సన్ స్మారకార్థం బ్యాడ్మింటన్ పోటీలు

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాన్ విల్సన్ స్మారకార్థం, అసోసియేషన్ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 21న హుస్నాబాద్ డివిజన్ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభిస్తామని బుధవారం అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఇండోర్ స్టేడియంలో నిర్వహించే హుస్నాబాద్ డివిజన్ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ సింగిల్స్, డబుల్స్, అండర్ 15(బాయ్స్ అండ్ గర్ల్స్) అండర్ 19(బాయ్స్ అండ్ గర్ల్స్) విభాగం క్రీడలు ఉన్నట్లు తెలిపారు.ఎంట్రీ ఫీజ్ సింగిల్స్ రూ.50 ,డబుల్స్ రూ .100 లు ఆసక్తి గల క్రీడాకారులు 9963202414 , 9640510668 , 8106906577, 9441925763, 9848369883 ఫోన్ నెంబర్లను సంప్రదించగలన్నారు.

పేదలకు అండగా నిలుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

-కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్ గౌడ్

నవతెలంగాణ-చేర్యాల



పేదలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం తనయుడు కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 10 మందికి మంజూరు అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం మండల కేంద్రంలో ఆయన లబ్ధిదారులు ఎస్. స్వామి, కె.మంజుల, జి. శిరీష, కే. జ్యోతి, ఏ. విజయ, కె.ఎల్లవ్వ, కె.కనకయ్య, పి. దశమత్ రెడ్డి, ఎస్. కిష్టయ్య, పి. సౌందర్యకు సుమారు రూ. 3 లక్షల విలువగల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు బాలరాజు, సత్యం యాదవ్,డానియల్,కనకయ్య,ఎన్ ఎస్ యు ఐ మాజీ మండల అధ్యక్షుడు బండారి సతీష్, రాజలింగం పాల్గొన్నారు.

యువత వ్యాపారంలో రాణించాలి

-మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడిపల్లి భాస్కర్

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రధాన రహదారి పక్కన చాయ్ బంక్ హెూటల్ వద్ద ఇటీవల నూతనంగా ప్రారంభించిన వెంకటేశ్వర టిఫిన్ సెంటర్‌ను బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ సందర్శించి వెంకటేశ్వర టిఫిన్ సెంటర్ యజమాని బత్తిని నరేష్ కుటుంబ సభ్యులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత వ్యాపారంలో రాణించి స్వశక్తితో ముందుకు వెళ్లాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర టిఫిన్ సెంటర్ వినియోగదారుల మన్నన పొందే విధంగా స్వచ్ఛమైన వస్తువులతో, రుచికరమైన టిఫిన్స్ సరసమైన ధరలకు అందజేసి, మంచి గుర్తింపు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, నాయకులు వెంకటేశ్వర్లు, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ బందోబస్తు మధ్య స్కిల్ టెస్ట్


నవతెలంగాణ-తొగుట



మల్లన్న సాగర్‌లో పోలీస్ బందోబస్తు మధ్య భూంపల్లి మండల ఖజీపూర్ ముదిరాజ్ మత్స్య కార్మికులకు స్కిల్ టెస్ట్ నిర్వహించారు. బుధవారం జిల్లా మత్స్యశాఖ అధికారి వరద రెడ్డి పోలీస్ బందోబస్తు మధ్య స్కిల్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు ఖాజీపూర్ గ్రామానికి చెందిన 40 మంది ముదిరాజ్ మత్స్య కార్మికులకు స్కిల్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. స్కిల్ టెస్ట్‌ను అడ్డు కోవడానికి వచ్చిన ఖాజీపూర్ గ్రామస్తులను పోలీసుల అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా మత్స శాఖ అధికారిణి సౌజన్య, జిల్లా సో సైటి డైరెక్టర్ అక్కరం సతయ్య, ముదిరాజ్ మహా సభల మండల అధ్యక్షుడు ఊళ్లేంగల సాయి, నాయకులు జగంటి శ్రీను ముదిరాజ్, కొత్తపల్లి సతయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

నవతెలంగాణ-గజ్వేల్




గజ్వేల్ పట్టణంలో బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఖర్చుతో కూడుకున్న వైద్యంకి ఆర్థిక సాయం అందించి బాసటగా నిలిచే గొప్ప కార్యక్రమం ముఖ్యమంత్రి సహాయ నిధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటుమాజీ కొండపోచమ్మ డైరెక్టర్ నిమ్మ రమేష్, మాజీ ఏఎంసి డైరెక్టర్ శ్రీలా సాగర్ ప్రవీణ్, జిన్నా కృష్ణ దంతూరి నర్సింలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష పదహార్ల విరాళం

-మాజీ సర్పంచ్ తోడేటి రమేష్

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్




హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలోని మహాలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం అలుమల్ల శ్రీలత రణధీర్ రెడ్డి రూ.లక్ష పదహార్లను మాజీ సర్పంచ్ తోడేటి రమేష్‌కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి చాలా మంది దాతలు ముందుకొచ్చారని వారికి మహాలింగేశ్వర స్వామి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. ఆలయాన్ని మరింత అభివద్ధి చేస్తామని తెలిపారు.

కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

-ఉమ్మడి డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి


నవతెలంగాణ-గజ్వేల్



కేసీఆర్ తోనే రాష్ట్ర, జిల్లాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఏడాది కాలంలోనే ప్రజలు తెలుసుకున్నారని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు, రైతులు, ఇతర వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు అనేకం ఉన్నాయన్నారు. కేసీఆర్ సారథ్యంలో ఏకాదటిగా ప్రజలకు ఏ లోటు రాకుండా సంక్షేమ పథకాలు అందించినట్లు గుర్తు చేశారు. రైతు రుణమాఫీ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి పనులను చేపట్టలేదు అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఉమ్మడి ఏడు మండలాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలు అన్ని ఒకే చోట నిర్మాణం చేపట్టినట్లు గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజల కోసం కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి కావాలని అన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ


నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ 3వ వార్డుకు చెందిన నర్సిరాజు మరణించారు. బుధవారం ఈ విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్, 3వ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ వారి నివాసానికి వెళ్లి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. 3వ వార్డ్ అధ్యక్షులు శ్రీరామ్ మల్లేశం, యూత్ అధ్యక్షులు కాటు కళ్యాణ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాకని బిక్షపతి, పెద్దోల పోచయ్య సోమ్ రాజు, పాల్గొన్నారు.

ఐటీఐ అర్హతతో సీఎస్ఐఆర్‌లో ఉద్యోగ అవకాశాలు


నవతెలంగాణ-దుబ్బాక



ఐటీఐలో ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులకు హైదరాబాద్ లోని కేంద్ర ప్రభుత్వ సంస్థ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (సీఎస్ఐఆర్)లో ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశముందని దుబ్బాక ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ గదరాజు కనకయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.సంబధిత వెబ్ సైట్ లింక్ ద్వారా ఆన్ లైన్‌లో ఈ నెల 26 వరకు అప్లికేషన్‌లను సమర్పించాలని ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని పూర్తి వివరాలకు దుబ్బాకలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో సంప్రదించాలన్నారు

పేదల కోసమే కాంగ్రెస్ పని చేస్తుంది

నవతెలంగాణ-గజ్వేల్



కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసమే పని చేస్తుందని కాంగ్రెస్ గజ్వేల్ పట్టణ నాయకులు మామిడి కృష్ణ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ సంక్షేమ పథకాలు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పేదలకు అందుతున్నదన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతిపక్షాలు విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒక్కొక్కడిగా అమలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల ద్వారా నిరుపేదలకు ప్రభుత్వ సాయం అందిస్తుంది అన్నారు. ఇది పేదల కోసమే అని పేర్కొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో బుదవారం కౌన్సిలర్ బాలేష్ గురుస్వామి, సీనియర్ నాయకుడు మచ్చ శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ గురు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప మాల ధారణ వల్ల సర్వపాపాలు తొలగిపోయి అష్టైశ్వర్యాలు చేకూరుతాయని ప్రజల విశ్వాసం అని అన్నారు. కౌన్సిలర్లు, అయ్యప్ప దేవాలయం కమిటీ సభ్యులు, తాజా మాజీ జెడ్పీటీసీ పంగ మల్లేశం, వర్గల్ మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు తుమ్మ గణేష్ స్వామి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

బూర్గుపల్లి పోలింగ్ బూత్ అధ్యక్షులుగా శ్రీనివాస్

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

గజ్వేల్ మండలం బూరుగుపల్లిలో బూత్ కమిటీ అధ్యక్షులను ఎన్నుకోన్నారని మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని బూరుగుపల్లి లో బీజేపీ రాష్ట్ర శాఖ, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కమిటీలు రిన్యువెల్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ మండలం పరిధిలో బుర్గుపల్లి 117వ పోలింగ్ బూత్ అధ్యక్షులుగా శ్రీనివాస్ 1101 కమిటీని రినువల్ చేయడం జరిగిందన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బూత్ అధ్యక్షులు పనిచేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర రిటర్నింగ్ అధికారి బీజేపీ మండల ఉపాధ్యక్షులు బారు అరవింద్, మండల ఉపాధ్యక్షులు భీం కుమార్, మండల కార్యదర్శి కూర స్వామి నాయకులు కనకయ్య, మహేష్, కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలి

- పరీక్షలు సమీపిస్తున్నాయి, జాగ్రత్తగా చదువుకోవాలి
- సోషల్ మీడియా, సినిమాలకు అట్రాక్టివ్ కావొద్దు
- సైబర్ నేరాలు, అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్




విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని సోషల్ మీడియా, సినిమాలకుఅట్రాక్టివ్ అయి జీవితాలు నాశనం చేసుకోవద్దని గజ్వేల్ సీఐ బి.సైదా, ట్రాఫిక్ సీఐ మురళి అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు అంటి డ్రగ్స్, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సీఐలు మాట్లాడుతూ అంటి డ్రగ్స్, మహిళల రక్షణకు ఉన్న చట్టాల సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించమన్నారు. ప్రతి విద్యార్థిని గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్, గంజాయి, మత్తు పదార్థాలు డ్రగ్ దూరంగా ఉండాలన్నారు. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. షీటీం యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల పై అవగాహన కల్పించామన్నారు. స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించమన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని పేర్కొన్నారు. 1930 సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ దయాకర్, ఉపాధ్యాయులు, గజ్వేల్ డివిజన్ షీటీమ్ బృందం ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుళ్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను సూచించారు. మండలంలోని అక్కెనపల్లి మాడల్ స్కూల్‌లో విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, సిద్దిపేట షీ టీమ్ బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారంగా ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ డిపార్ట్మెంట్ ప్రజలకు ఏ విధంగా సేవలు అందిస్తుందని ,జిల్లాలో ఏ స్థాయి అధికారులు ఉంటారని తదితర అంశాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. షీటీమ్ ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాడల్ స్కూల్ ప్రిన్సిపల్ జానయ్య, ఉపాధ్యాయులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్ల ప్రవీణ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వరి నారు దశలో సస్యరక్షణ చర్యలు తప్పనిసరి


నవతెలంగాణ-తొగుట



వరి నారు దశలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున రైతులకు వివరించారు. బుధవారం మండలంలోని పెద్ద మాసాన్ పల్లి, బండారుపల్లి గ్రామాల్లో వరి నారు మడులను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి నారు దశలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఉదయాన్నే నీళు పెట్టి సాయంత్రం నీళ్లను తీసేయాలని చెప్పారు. నారు పై మంచు పడకుండా, పైన కవర్ కప్పాలని సూచించారు. నారు పై అక్కడక్కడ తుప్పు పట్టిన మచ్చ లాగా కనిపించి నట్లయితే జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని కోరారు. నారు ఎర్రబడినట్లయితే మ్యాను కోజెబ్ ం కార్బన్ డైజిమ్ పొడిని రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని పేర్కొ న్నారు. నారు పెరుగుదలకు 19:19:19 ద్రవ పోష కాలు 10 గ్రాముల లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఎకరం నారుకి కిలో పొటాష్ చల్లుకోవాలని అన్నారు. ముఖ్యంగా వరి నారు దశలో ఆకుల అంచుల్లో కాండం తోలుచు పురుగు గుడ్లని గమనించి వాటి నివారణకు వేప నూనెతో పిచికారి చేసుకోవాలని తెలిపారు. నారు పికే వారం రోజులు ముందు ఎకరానికి సరిపడే నారుమడికి 900 గ్రాముల కార్బోఫూరాన్ 3జీ గుళికలను చల్లుకున్న ట్లయితే వరిలో కాండం తోలుచు పురుగు నివారించవచ్చునని తెలిపారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్




సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని టీఎస్ (యూటీఎఫ్) జిల్లా అధ్యక్షులు కార్యదర్శి షేక్ వలి అహ్మద్, తప్పెట్ల యాదగిరిలు అన్నారు. బుధవారం టీఎస్ యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న సమ్మె వద్దకు వెళ్లి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజుల నుండి సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మెను ప్రభుత్వం విరమింప చేయాలన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఏళ్ళ తరబడి ఒకే రకమైన వేతనాలతో ప్రభుత్వం శ్రమదోపిడీకి పాల్పడుతోందని విమర్శించారు. పీఆర్సీ సిఫారసు మేరకు వార్షిక ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు. మెడికల్ రీయింబర్స్ మెంట్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలనికోరారు. మరణించిన ఉద్యోగులకు ఎక్స్రేషియా మంజూరు చేయాలని, కేర్ టేకర్‌ను నియమించాలన్నారు. బేసిక్ పే సాధన కోసం టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో దశల వారీ పోరాటం చేస్తుందన్నారు. సీఎం ఇచ్చిన హామీని వెంటనే అమలుచేసి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు చిర్రా యాదగిరి, కోశాధికారి ఎం కృష్ణ, జిల్లా కార్యదర్శులు టీ .శివలింగం, జి ప్రవీణ్ కుమార్ సమగ్ర శిక్ష ఉద్యోగులు బాలకిషన్, నవీన్, సావిత్రి, నాగదేవత తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే ఇవ్వాలి

- మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలి
- ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నాలో సందబోయిన ఎల్లయ్య

నవతెలంగాణ-రాయపోల్



గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించి మల్టీ పరస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులందరినీ క్రమబద్ధీకరించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల పాలిట శాపమైన జీవో 51ని రద్దుచేసి వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలని,ఈఎస్, ఐపీఎఫ్, 50 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు పూనుకుంటామని ఈనెల 27, 28 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా టోకెన్ సమ్మె నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకట చారి, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు నర్సింలు, బాబు, ప్రశాంత్, రాజు, లింగం, యాదగిరి, బాలమని, ఎల్లవ్వ, లక్ష్మీ కవిత తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఉద్యాన శాఖ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మర్కుక్




ఆయిల్ పామ్ యొక్క సాగువిశిష్టత ప్రాముఖ్యత యాజమాన్య పద్ధతులు, ఉద్యాన శాఖ ద్వారా అందించే రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, జిల్లా ఉద్యానశాఖ సువర్ణ సూచించారు. బుధవారం మండల కేంద్రమైన మర్కుక్ రైతు వేదికలో రైతులకు ఏడీఏ అనిల్ కుమార్ అధ్వర్యంలో రైతులకు పలు పంటల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు చేపట్టడం వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందన్నారు. మిగతా అన్ని రకాల పంటలతో పోలిస్తే పామాయిల్ పంట రైతులకు అనేక ప్రయోజనాలను చేకూర్చుతుందన్నారు. ఆయిల్ పంట పైన ఆసక్తి ఉన్న రైతులు తమకు దగ్గరలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులకు గాని మండల వ్యవసాయ అధికారికి గాని అలాగే ఆయిల్ కంపెనీ ప్రతినిధులకు గాని ఉద్యాన శాఖ అధికారులకు గానీ వారి దరఖాస్తులను అందించవలసిందిగా కోరారు. దరఖాస్తు చేసుకున్న రైతులను క్షేత్రస్థాయి సందర్శన కొరకు అశ్వరావుపేట లో విజయవంతంగా సాగు చేస్తున్న రైతు క్షేత్రాలలో కి తీసుకువెళ్లి, నేరుగా వివరించడం జరుగుతుందన్నారు. గడిచిన సంవత్సరాలలో పోలిస్తే, ఈ గత రెండు ఏండ్ల పామాయిల్ సాగు చేసిన విస్తీర్ణం అధికంగా ఉందన్నారు. అలాగే ఉద్యాన శాఖ ద్వారా మొక్కలకు, డ్రిప్పు పరికరాలకు , నాలుగు సంవత్సరాల యాజమాన్యానికి రాయితీ లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అయిల్ పెడ్ అధికారి శంకర్, హెచ్ఓ సౌమ్య, ఏఈవోలు రజిని కాంత్,విష్ణు వర్ధన్,మీనాక్షీరైతులు ,తదితరులున్నారు.

కఠినంగా వ్యవహరిస్తేనే మహమ్మారిని అడ్డుకోవచ్చు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక

నవతెలంగాణ-మిరుదొడ్డి




డ్రగ్స్ విక్రయించే వారిపై పోలీసులతో పాటు ప్రజలు కఠినంగా వ్యవహరిస్తేనే మహమ్మారిని అడ్డుకోవచ్చునని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక, యాంటీ డ్రగ్స్ యూత్ ఫోర్స్ ఆర్గనైజర్ తోట కమలాకర్ రెడ్డి అన్నారు. మాదకద్రవ్యాలకు యువత పొరపాటున కూడా అలవాటు పడవద్దని సూచించారు. మండలంలోని కాసులాబాద్ గ్రామంలో రన్ ఫర్ ఆంటీ డ్రగ్స్ కార్యక్రమంలో భాగంగా 2కే రన్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విదేశీయులు దేశ సంపదను కొల్లగొట్టే ప్రయత్నంలో భాగంగా యువతను డ్రగ్స్‌కు బానిసలుగా చేయాలని కుట్ర జరుగుతుందన్నారు. యాంటీ డ్రగ్స్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామం అన్నారు. అనంతరం టూ కే రన్ పూర్తిచేసిన చిన్నారులతో పాటు యువతకు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండల అధ్యక్షుడు బాలరాజు, సిద్దిపేట రన్నర్ అసోసియేషన్ సభ్యులు నారాయణరెడ్డి, జీవన్ రెడ్డి, రాజు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, పలువురు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఘాట్‌ను తొలగించాలని మాట్లాడడం సిగ్గుచేటు

- టీడీపీ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గు రాజు

నవతెలంగాణ-చేర్యాల



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు అయిన ఎన్టీఆర్ ఘాట్‌ను తొలగించి అసెంబ్లీ నిర్మాణం చేపట్టాలంటూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని టీడీపీ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గు రాజు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్టీఆర్ చిరస్మరణీయులని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, బీద ఎస్సీ, ఎస్టీ, బీసీ బడుగు బలహీనమైన వర్గాల వారిని రాజకీయ చైతన్యవంతులుగా తీర్చిదిద్దిన నాయకుడు ఎన్టీఆర్ అని తెలిపారు. అట్టడుగు వర్గాలు, సామాన్య ప్రజానీకానికి రెండు రూపాయల కిలో బియ్యం మొట్టమొదటిగా అందించడమే కాకుండా పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చిన నాయకుడన్నారు. అలాంటి చరిత్ర కలిగిన నాయకుడు చేసిన మంచిని మరచిపోయి మతిస్థిమితం లేకుండా ఒక నాయకుడు మాట్లాడడం చాలా సిగ్గుచేటన్నారు. అధికారం ఉన్నప్పుడు ప్రతిపక్షాలను గాని ఇతర ఏ పార్టీల నైనా గౌరవిస్తే అధికార పార్టీకి ఆ గౌరవం దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎంతో ఆవేదన చెందుతున్నారని, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తక్షణమే బే శరతుగా క్షమాపణ చెప్పి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆంగ్లంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు


నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండలం నాగపురి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగపురి పాఠశాలలో ఆంగ్లంలో ప్రతిభ కనబరిచిన సుమారు 50 మంది విద్యార్థులకు అదే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు, సంఘ సేవకులు అందె విజయ్ కుమార్ డ్రాయింగ్ బుక్స్, కలర్ పెన్సిల్స్, క్రయాన్స్ వాటర్ స్కెచెస్, ఆంగ్ల డిక్షనరీలను పంపిణీ చేయగా వాటిని బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలికట్టె అయిలయ్య విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ పేద విద్యార్థులను ఉపాధ్యాయుడు ప్రోత్సహించడం అభినందనీయమని తెలిపారు. అనంతరం వంట కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, పద్మ నిరూపమ, మనోజ్ కుమార్, ప్రకాష్ రెడ్డి, యాదగిరి, మాధవి, కనక లింగం, స్వర్ణకుమార్, రాజేశ్వరి, శ్రీధర్, ఫహీం సుల్తానా, లక్ష్మణ్, ఉమర్,స్వామి పాల్గొన్నారు.

రైతులు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలి


నవతెలంగాణ-రాయపోల్



రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ఆయిల్ పామ్ పంటతో అధిక దిగుబడుల సాధించవచ్చని మండల ఉద్యానవన శాఖ అధికారి రమేష్, ఏఈఓ ప్రవీణ్ అన్నారు. బుధవారం మండలంలోని ఆరేపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ పంట పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగుపై ఉన్న సబ్సిడీలపై రైతులకు తెలపటం జరిగింది. కొత్తగా ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు 90 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీ డ్రిప్, మొక్కలకి ఇవ్వడం జరుగుతుంది. రైతులందరూ ఆయిల్ పామ్ సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చు. పామాయిల్ సాగు గురించి మొదల నుంచి చివరి వరకు తీసుకోవలసిన జాగ్రతల, సూచనలు, సలహాలను సవివిరంగా చెప్పారు. 2025 జూన్ నాటికి నంగునూరు లో మండలంలో ఫ్యాక్టరీ అందుబాటులోకి రానుంది. సిద్దిపేట జిల్లాలో ఇప్పటి వరకు 11 వేలా ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగులో ఉంది.ఆయిల్ ఫామ్ తోటలో మూడు ఏండ్ల వరకు అంతర పంటలు వేసుకోవచ్చు. మొక్కజొన్న, వేరుసెనగ, పప్పు, ధనియాల వంటి అనేక పంటలు సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చని రైతులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

నిందితునికి ఏడాది కఠిన కారాగార శిక్ష


నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



మోటార్ సైకిల్ దొంగతనం కేసులో నిందితునికి ఏడాది కఠిన శిక్ష పడిందని గజ్వేల్ సిఐ బి. సైదా తెలిపారు. బుధవారం నిందుతునికి సంబంధించిన విషయాలను మీడియాతో వివరించారు .ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మహమ్మద్ అక్తార్ అలియాస్ రషీద్ నివాసం జాంబాగ్ జగిత్యాల పట్టణం వ్యక్తిగా గుర్తించారు. నేరస్తుడు జనవరి నెలలో గజ్వేల్ పట్టణం ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ సమీపంలో ఒక మోటార్ సైకిల్ దొంగలించుకొని అక్కడి నుంచి వెళ్ళిపోయాడు. ఈ కేసులో నేరస్తుని అరెస్టు చేసి మోటార్ సైకిల్ రికవరీ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించడం జరిగింది. తదుపరి పరిశోధన పూర్తి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడం జరిగింది. కేసు విచారణ జరిపి, నిందితునిపై నేరం రుజువైనందున కారాగార శిక్ష విధించారు. శిక్ష పడడానికి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే శంకర్, యాదవ రెడ్డి ఎస్ఐ, కోర్టు కానిస్టేబుల్ కుమార్, కీలక పాత్ర వహించారు. అధికారులకు త్వరలో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ, ఐపీఎస్ రివార్డు అందజేయడం జరుగుతుందని సీఐ బి. సైదా తెలిపారు.

ఇంటింటా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

నవతెలంగాణ-గజ్వేల్



మున్సిపల్ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇంటింటి సర్వేను చేపడుతున్నట్లు మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 11 వార్డులో ప్రభుత్వ నియమించిన ఇందిరమ్మ కమిటీల ద్వారా పేదలను గుర్తిస్తున్నారన్నారు. ఆయన మాట్లాడుతూ తమ వార్డులో పేదలను గుర్తించేందుకు తమ వంతు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. పేదల సంక్షేమానికి గత ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా చేస్తున్న సర్వేకే పరిమితం కావద్దని వెంటనే నిధులు మంజూరు చేసి పేదలకు ఇండ్లు నిర్మించాలన్నారు. రాజకీయాల అతీతంగా ఇంటి రుణం అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ గజ్వేల్ ప్రధాన కార్యదర్శి నవాజ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని పలు కాలనీల్లో బుధవారం గ్రామపంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం ఇస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాగుల తిరుపతి, కారోబర్ తలారి అనిల్, ముక్క రజనీకాంత్ తదితరులు ఉన్నారు.

నిరుద్యోగ భృతి అడ్రస్ ఎక్కడ..?

నవతెలంగాణ-గజ్వేల్



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంకు రాగానే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.4 వేలు ఇస్తామని కాంగ్రెస్ మాట మార్చిందని బీజేపీ గజ్వేల్ మండల ఉపాధ్యక్షులు బారు అరవింద్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అంతేకాకుండా ఆడపిల్లలకు రూ.లక్షలతో పాటు తులం బంగారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెలలోనే పెళ్లిళ్లు చేసుకున్న వారందరికీ ఈ పథకం వర్తిస్తుందని గొప్పలు చెప్పిందని, ఇప్పటివరకు అమలు లేదన్నారు. ఏడాది కాలంలో ఒక గజ్వేల్ మండలంలోని 25 వేల మంది ఆడపిల్లలు పెళ్లిళ్లు చేసుకున్నారని గుర్తు చేశారు. ఏ ఒక్కరి కూడా కాంగ్రెస్ ఇచ్చిన హామీ పథకాలు అమలు చేయలేదన్నారు. ఏ సంక్షేమ పథకం పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు.

ఎల్లవ్వ కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ, ఎస్టీ చైర్మెన్ బక్కి వెంకటయ్య

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



చిట్లపల్లి ఎల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని ఎస్సీ ఎస్టీ చైర్మెన్ బక్కి వెంకటయ్య సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌లో నివాసముంటున్న మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపారు.